


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 23-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 167 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మీ భవిష్యత్ నా బాధ్యత

- వైఎస్సార్సీపీకి ఓటేస్తే మరణ వాంగ్మూలం రాసుకున్నట్టే
- తెలుగు ఆత్మ గౌరవం కోసం పోరాడుతున్నా
- నర్సీపట్నం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



నర్సీపట్నం: మీ భవిష్యత్ నా బాధ్యత అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నర్సీపట్నంలో మీ భవిష్యత్ - నా బాధ్యత సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2019-2014 మన భవిష్యత్ కోసం ఇక్కడ సమావేశమయ్యామన్నారు. ఒక పక్క అయ్యన్న, యర్రాపాత్రుడు, రాజకీయాల్లో ఆరితేరిన వ్యక్తి అన్నారు. రాజకీయాల్లో ఆరితేరిన వ్యక్తి టీడీపీలో తప్ప వేరే పార్టీలో లాభం లేదని టీడీపీలోకి వచ్చారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మీ మరణ వాంగ్మూళాన్ని మీరే రాసుకున్నట్లే అవుతుందన్నారు. జగన్ రాష్ట్రానికి ఒక పెద్ద సమస్య అన్నారు. తండ్రిని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఈ ఎన్నికలు చాలా కీలకమన్నారు. విశాఖ ఎంపిగా పోటీ చేసిన లక్ష్మినారాయణ జగన్ వాస్తవాలు వెల్లడించాలన్నారు. జగన్ చిన్నాన్నను దారుణంగా చంపేశారు. కానీ అది ముందు గుండెపోటుతో చనిపోయాడని చిత్రీకరించారన్నారు. హత్య జరిగి ఉంటే చంపడం ఏంటని, అది నిజంగా నీచ రాజకీయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మెరుగైన సంక్షేమం ఇస్తామన్నారు. మెరుగైన అభివృద్ధి చేస్తామని, జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. ఆత్మగౌరవాన్ని పెంచుతామన్నారు. డ్వాక్రా సంఘాల స్మార్టు ఫోన్లు ఇస్తామన్నారు. ఆ ఫోన్ల ద్వారా అన్ని పనులు ఫోన్ల ద్వారా జరుగుతాయన్నారు. ఇటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు పోతుంటే మన మీద నరేంద్రమోదీ దాడులు చేస్తున్నారన్నారు. కేసిఆర్ తెలంగాణాలో మన వాళ్లపై దాడులు చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు కంటే గట్టిగా ఉంటామన్నారు. తెలుగు ఆత్మ గౌరవం కోసం పోరాడుతామని తెలిపారు. ఇది మామూలు పోరాటం కాదన్నారు. నరేంద్రమోదీ, కేసిఆర్ జగన్ పెట్టుకొని వస్తున్నారన్నారు. ముగ్గురిని చిత్తుచిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. మీ భవిష్యత్ నా బాధ్యత అన్నారు. నా భవిష్యత్ మీ బాధ్యత అని జగన్మోహనరెడ్డి ఉద్దేశ్యమన్నారు.

ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. అదే విధంగా నర్సీపట్నం అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లాలోని నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ ఓటు బలమే నాకు దీవెనలు

- బాబు పరిపాలన మోసం, అబద్ధం, దుర్మార్గం
- పులివెందుల ఎన్నికల ప్రచార సభలో జగన్ మోహన్‌రెడ్డి



పులివెందుల: ఐదేళ్ల చంద్రబాబు పరిపాలన మొత్తం మోసం, అబద్ధం, దుర్మార్గం. రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు అల్లాడిపోతున్నారని వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి విమర్శించారు. పులివెందుల ఎన్నికల ప్రచార సభలో వైఎస్ జగన్ ప్రసంగించారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. బాబు పాలనలో సున్నా వడ్డీ లేదు, తరువాయి 2లో..

నాకు కులం, మతం లేదు

## మానవత్వమే ఉంది

- భీమవరం ఎమ్మెల్యేను చేయండి
- విశ్వనగరంగా తీర్చిదిద్దుతా
- అల్లూరి స్ఫూర్తితో పనిచేస్తాను
- ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన అధినేత పవన్ కల్యాణ్



భీమవరం: తనను భీమవరం ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు సినీ నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్. శుక్రవారం భీమవరంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన నామినేషన్ వేశారు. తరువాయి 2లో..

## కాంగ్రెస్‌కు సీనియర్లు రాజీనామా

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్య నేతలు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, పీసీసీ ఓబీసీ కమిటీ ఛైర్మన్ చిత్తరంజన్ దాస్ తమ పదవులకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు వారిద్దరూ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. కాంగ్రెస్‌లో సామాజిక సమానత్వం కొరవడిందని.. సీనియర్ నాయకులకు విలువలేదని దాస్ ఆరోపించారు. రాజీనామా లేఖలను ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి పంపినట్లు నేతలు ప్రకటనలో పేర్కొన్నారు. తమ




## టీడీపీది అధికార దుర్వినియోగం

- ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘాన్ని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి కలిశారు.

ఎన్నికల్లో టీడీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఈసీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఏపీలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని ఎన్నికల సంఘాన్ని విజయసాయి రెడ్డి కోరారు.

## మోహన్ బాబు గృహ నిర్బంధం

- ఫీజు రీయింబర్స్‌మెంట్ కోరుతూ నిరసన
- ఎన్నికల కోడ్ అమలులో ఉంది
- ర్యాలీకి అనుమతి నిరాకరించిన అధికారులు



తిరుపతి: సినీ నటుడు, శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత మోహన్‌బాబును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేస్తోందని నిరసిస్తూ ఆయన ర్యాలీ నిర్వహించ తలపెట్టడంతో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ర్యాలీకి అనుమతివ్వలేమని పోలీసులు స్పష్టంచేశారు.

శ్రీ విద్యానికేతన్ విద్యా సంస్థలకు సంబంధించి రూ.9 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లింపుల్లో ప్రభుత్వం ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని మోహన్ బాబు ఆరోపించారు. ఇదే విషయంపై పలు పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా చొరవ చూపలేదన్నారు. ఈ క్రమంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ తరువాయి 2లో..

## అమరావతికి గేట్‌వే మంగళగిరి

**టీడీపీ జెండా ఎగురవేస్తాం**
**టీడీపీ అభ్యర్థి నారా లోకేష్**



అమరావతి: మంగళగిరిలో టీడీపీ జెండా ఎగురవేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో టీడీపీ అభ్యర్థిగా నారా లోకేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి నారా భువనేశ్వరి, బ్రహ్మణి హాజరయ్యారు. అమరావతికి గేట్‌వే తరువాయి 2లో..



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు



విశాఖపట్నం : బాలయ్య శాస్త్రి లేవుట్ లో గల వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఆధ్వర్యంలో 38 వార్డు పట్టాభి రెడ్డి తోట, నుండి రంది పరదేశి నాయుడు,చిరికి వెంకటరావు,వడ్లమాని పణిశీంద్ర,పల్లా శ్రీను, డి.కనకాచారి, జి.కె.నాయుడు, జనపరెడ్డి వెంకటరావు,జే.ప్రతాప్ రెడ్డి,ఎల్. దేముడుబాబు, పనిశెట్టి నరసింగరావు,యెడ్ల దేముడు నాయుడు,భీమారావు తదితరులు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసి మన జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పక్కి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

**31 వార్డు పార్టీ కార్యాలయం ఓపినింగ్** : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 31వార్డు పార్టీ కార్యాలయం ఓపినింగ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు , 31 వార్డు అధ్యక్షులు షేఖ్ జుబేర్, అక్బర్, నాగమణి, పద్మ, దేవరాజు, యం.డి.గౌస్,వల్లి, కాదర్, బ్రమ్మాజి, బాలకృష్ణ, చిన్నారియాజ్, వసంత తదితరులు పాల్గొన్నారు.



జివియంసి 28వవార్డు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ కో-పరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డ్వాక్రా మహిళా సంఘాలు సమావేశానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సోదరుడు డాక్టర్ వాసుపల్లి రవికుమార్ విచ్చేసి మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి చేసిన వ్యక్తి వాసుపల్లి గణేష్ కుమార్ అని మరలా అమూల్యమైన ఓటును వాసుపల్లి గణేష్‌కుమార్‌కి, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది. ఈ సభను ఉద్దేశించి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ వాసుపల్లి గత నాలుగున్నర సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వాళ్ల కష్టసుఖాల్లో ఆయన కుటుంబ సభ్యుడిగా ఉంటూ ఎన్నో సేవలు అందించారని అని కొనియాడారు.

### కాంగ్రెసు అభ్యర్థి వి.వైద్యలింగం, ఎన్ఆర్ పార్టీ అభ్యర్థిగా కె.నారాయణస్వామి నామినేషన్ దాఖలు

యానాం : పుదుచ్చేరిలో లోక్‌సభ ఎన్నికలలో ప్రధాన పార్టీల అభ్యరు&థలు తమ నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం పుదుచ్చేరిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి వి.వైద్యలింగం పార్టీ శ్రేణులలో భారీ ఊరేగింపుగా వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. అలాగే అలిండి యనమదు రాజ్యం పార్టీ అభ్యర్థి కె.నారాయణస్వామి, ఎన్.ఆర్.పార్టీ నాయకులు, మాజీ సీఎం రంగసాయితో కలిసి వచ్చి తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పుదుచ్చేరిలో రెండు పార్టీల మధ్య పోటీ హోరా హోరీగా సాగనున్నాయి. గత ఎన్నికలలో ఎన్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా రాధాకృష్ణ విజయం సాధించారు. ప్రస్తుత సిఎం వి.నారాయణస్వామి ఆయన చేతిలో ఓటమి పాలయ్యారు.

# ఐదవ రోజు బీజేపీ అభ్యర్థి నామినేషన్



యలమంచిలి: యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయుటకు ఎస్. రాయవరం మండలం, బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మైలపల్లి రాజారావు నామినేషన్ వేసి అఫిడవిట్లు దాఖలు చేసి రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం అయిన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలోని బీజేపీ అన్ని రాష్ట్రాల్లో విజయ కేతనం ఎగురవేస్తుందని ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుతుందని అలాగే యలమంచిలి నియోజకవర్గంలో తనను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.

# చంద్రబాబుకి సరైన గుణపాఠం చెప్పాలి

యానాం : ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర మత్స్యకారులు ఈ ఎన్నికలలో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో రాష్ట్ర మత్స్యకార ఓటర్లు చంద్రబాబును గద్దె దించేలా ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు.

యానాంకు అనేక విషయాలలో వ్యతిరేకంగా పనిచేశారన్నారు. యానాంకు అనేక విధాలుగా డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన పనులు ఇప్పటికి మర్చిపోలేమన్నారు. ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి రావాలన్నారు. బీసీలకు, మత్స్యకారులకు జిఎస్‌సిపి నిధులు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. బీసీలకు రిజర్వేషన్ల గురించి మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని చెప్పి నేటికి అసెంబ్లీలో తీర్మానం చేయలేదన్నారు.

ఈ ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ గిర్లె చంద్రరావు, రైతు సంఘ అధ్యక్షులు మల్లాడి శ్రీనివాసరావు, రాజుద్దీన్, సత్య నారాయణ, మల్లాడి సత్తిబాబు, కొండబాబు, దేవ ప్రసాద్, సూర్యప్రకాష్, యువకులు, మహిళలు తది తరులు పాల్గొన్నారు.

## 24 న రాజాం రచయితల వేదిక సమావేశం



రాజాం : ఈనెల 24 ఆదివారం ఉదయం 9-30 గంటలకు రాజాం రచయితల వేదిక సమావేశం జరుగు తుందని రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథం తెలిపారు. స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో జరిగే సమా వేశంలో రచయితలవేదిక నిర్వాహకుడు,రచయిత,కవి గారరంగనాథం ఆముక్తమాల్యద- రాయలవారి జైత్రయాత్రలు 'అనే అంశంపై ప్రసంగిస్తారు. సభ్యులు స్వీయ రచనలు వినిపిస్తారని అన్నారు. కవులు, రచయితలు,పండితులు,తెలుగు భాషాభిమానులు అందరూ హాజరు కావాలని రంగనాథం కోరారు.

## సెలవు దినాలు ఆదివారాల్లో కూడా మీసేవా, సౌకర్యం కేంద్రాలు పనిచేస్తాయి

*- కమిషనర్ హరినారాయణన్*

విశాఖపట్నం :- జివియంసి ప్రధాన కార్యాలయం నందు గల సౌకర్యం కేంద్రం, అన్ని జోనల్ కార్యాలయాలలోని సౌకర్యం కేంద్రాల తోబాటు మీసేవా కేంద్రాలు కూడా మార్చి 24, 30 తేదీలు ఆదివారం కూడా తెరచి ఉంచుతారని, పనిచేస్తాయని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో చెల్లించవలసిన ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలం పన్నులను వడ్డీ లేకుండా మార్చి 31 వ తేదీలోగా చెల్లించాలని కోరారు. ప్రజలు సదరు విషయాన్ని గమనించి ఇప్పటివరకు ఉన్న బకాయిలను చెల్లించి వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వార జివియంసి అభివృద్ధికి, పురోగతికి తోడ్పడవలసినదిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No.11/2018-19/EE(PD-II)/DB, Dt:20-03-2019

01. Number of Works : 01 (One)
02. Value of Works (ECV) : Rs.9.42 Lakhs
03. Down Loading Starting Date : 21-03-2019
04. Down Loading End Date : 28-03-2019 @ 03.00 PM.
05. Last date for submission of bid : 28-03-2019 @ 04.00 PM.

Further details at http://www.apeprocurement.gov.in
O/o the Executive Engineer (PD-II) Division For Commissioner

# అట్టహాసంగా జనసేన నామినేషన్



రాజాం : జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు బీజం వేశారని, ప్రజా సమస్యల పై పోరాటం చేసి ప్రజా సమస్యలను గొంతెత్తి చెప్పి ప్రభుత్వంను సైతం కదిలించే గలిగిన పార్టీ జనసేన పార్టీ అని,రాజాం నియోజకవర్గం లో పేరుకుపోయిన ఎన్నో సమస్యలపై ద ృష్టి సారించి వాటిని రూపు మారుస్తానని నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తానని,రాజాం నియోజక వర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజాం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మచ్చా శ్రీనివాసరావు కోరారు.

అంతకుముందు స్థానిక పాలకొండ రోడ్డులో ఉన్న గణపతి దేవాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించుకొని, మెయిన్ రోడ్డు మీదుగా పవన్ అభిమానులు, కార్యకర్తలతో భారీర్యాలీ నిర్వహించి, స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయాదేవికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

# ఆత్మీయ కలయిక



రాజాం : పార్లమెంట్ మాజీ సభ్యులు, డివిజి శంకరరావు రాజాం పట్టణానికి చెందిన పలువురు ఆయనను కలుసుకున్నారు. శుక్రవారం ఆయన పాలకొండలో సిపిఐ పార్టీ తరపున నామినేషన్ వేసేందుకు వెలుతున్న ఆయన రాజాం లో కొద్ది సేపు తన ఆత్మీయులతో కొద్ది సేపు కలిసి మాట్లాడారు. మల్లిఖార్జున కాలనీలో ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ నివాసంలో ఆయన కొద్ది సేపు ఉన్న సమయంలో ఓరియంట్ స్కూల్ అదినేత పొట్నా సత్యన్నారాయణగుప్తా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెంకి కృష్ణతో పాటూ పలువురు ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మురుముళ్ల హరినాగభూషణరావు, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మీ ఓటు బలమే నాకు దీవెనలు

90శాతం పూర్తైన ప్రాజెక్టులు కూడా పూర్తి కాలేదు. యువతకు ఉద్యోగాల్లేవు.. పక్క రాష్ట్రాలకు వలసపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్ పూర్తవుతుందని ఆశగా ఎదురుచూశాం, కాలేదు. పదవి కోసం సొంత మామను కుట్ర చేసి చంద్రబాబు చంపేశారు. అలాంటి పెద్దమనిషి కుప్పం కోసం ఏం చేయలేదు కానీ.. పులివెందులకు అన్నీ చేసేశానని అబద్ధాలు చెప్పుకుంటున్నాడు. కడప స్టీల్ ప్లాంట్‌ను అధికారంలో ఉండి బాబు ఎందుకు పూర్తి చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు వైఎస్ఆర్ కుటుంబాన్ని ఆదరిస్తున్నారు. నాన్న తర్వాత మీరంతా నాకు వెన్నుదన్నుగా ఉండి ఆదరిస్తున్నారు. మీ దీవెనలు, ఆశీస్సులు మళ్లీ కావాలని వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు.

## నాకు కులం, మతం లేదు మానవత్వమే ఉంది

ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో పవన్ భీమవరంతో తనకున్న అనుబంధాన్ని ఉద్దేశిస్తూ ఓ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. రాజకీయం భావజాలంతో ముడిపడి ఉండాలి కానీ కులంతో కాదు. నాకు కులం, మతం లేదు. మానవత్వం మాత్రమే ఉంది. అభివృద్ధిలో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తాను. నేను రాజకీయాల్లోకి వచ్చింది జేజేలు కొట్టించుకోవడానికి కాదు. డబ్బు సంపాదించడానికి కాదు. దశాబ్దాలుగా ఎంతో మంది ఎమ్మెల్యేలు భీమవరం కోసం పనిచేశారు. ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే ఏం చేశారో మాత్రం తెలియదు. నన్ను భీమవరం ఎమ్మెల్యేని చేయండి. నాకు అవకాశం ఇస్తే భీమవరంని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతా. విశ్వనగరంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటాను. నా కోసం కాదు మన బిడ్డల భవిష్యత్తు కోసం అడుగుతున్నా. నేను మీ సేవకుడిని. నేను మీ భుజాల మీద ఎక్కి నడిచే నాయకుడిని కాదు. ఇప్పటివరకు ఉన్న ఎమ్మెల్యేలు వేల కోట్లు సంపాదించుకున్నారు కానీ, డంపింగ్ యార్డు తరలించలేకపోయారు. అటు తెలంగాణ వారు చూస్తే మీకేంటి.. పచ్చని గోదావరి జిల్లాలు అంటారు. పచ్చదనంతో పాటు ఇక్కడ కాలుష్యం కూడా ఉంది. గోదావరి ఉన్నా బోర్లు వేస్తే వచ్చేది కాలుష్య జలాలే. ఇక్కడ పుట్టిన గిరిజనుల కోసం బ్రిటిషర్లకు ఎదురెళ్లిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పనిచేస్తా. 2019 ఎన్నికల్లో తెదేపాకు చుక్కలు చూపించకపోతే అడగండి. జనసేన పార్టీ స్థాపించినప్పుడు నా ఖాతాలో కోటి రూ.60 లక్షలు మాత్రమే ఉన్నాయి. పార్టీ పెట్టడానికి భావజాలం కావాలి కానీ డబ్బు అవసరం లేదని భావించా. ధైర్యంగా ముందుకు వచ్చా. ధైర్యం ఉన్న చోట లక్ష్మి ఉంటుంది. భీమవరం ప్రజల ప్రేమ మరువలేను. భీమవరం వాసులతో నాకు ఎంతో అనుబంధం ఉంది. నా ఇల్లు కట్టించింది భీమవరం వాసే.. అని వెల్లడించారు. భీమవరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు కోటి రూపాయలను పవన్ విరాళంగా ఇచ్చారు.

## మోహన్ బాబు గృహ నిర్బంధం

బకాయిలు చెల్లించాలని నిరసిస్తూ ఆయన 10వేల మంది విద్యార్థులతో కళాశాల నుంచి తిరుపతి వరకు భారీ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చారు. దీంతో శుక్రవారం ఉదయం భారీగా పోలీసులు విద్యానికేతన్‌కు చేరుకున్నారు. మోహన్ బాబును గృహ నిర్బంధం చేశారు.

## అమరావతికి గేట్‌వే మంగళగిరి

మంగళగిరి అని చెప్పారు. వైసీపీ అభ్యర్థి రామకృష్ణారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండరని ఆరోపించారు. మంగళగిరిలోనే నివాసం ఉంటున్నా.. ప్రజలకు మాత్రం అందుబాటులో ఉండరని విమర్శించారు. రామకృష్ణారెడ్డి 275 కేసులు వేశారని తెలిపారు. జగన్ లాగే రామకృష్ణారెడ్డి ప్రతి సారి కోర్టుకెళ్తున్నారని చెప్పారు. మంగళగిరిలో ఐటీని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. మంగళగిరిలో ఇళ్లు లేని పేదలందరికి జీప్లస్ త్రీ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలే మమ్మల్ని గెలిపిస్తాయని వెల్లడించారు. 2014 తర్వాత మంగళగిరి బాగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

నారా లోకేష్ నామినేషన్‌కు వెళ్లే ముందు ఉండవల్లి నివాసంలో తల్లిదండ్రులు ఆశీర్వాదం తీసుకుని ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. లోకేష్ వెంట పెద్ద ఎత్తున కార్యకర్తలు, నేతలు తరలివచ్చారు.

# ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గొంపా గోవిందరాజు



విశాఖ సిటీ: విశాఖ సిటీ ఉత్తర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా గొంపా గోవిందరాజును ప్రకటించారు.

తాటిచెట్లపాలేనికి చెందిన గొంపా గోవిందరాజు ఎమ్మెల్యేగా ఈ నెల 25వ తేదీన తన నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. అభిమానులు, కార్యకర్తలు తరలివస్తారని పేర్కొన్నారు. 35వ వార్డు అధ్యక్షుడు యర్రంశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థి గోవిందరాజును భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

# మైక్రోపాకెట్స్‌ననుసరించి నగర పరిశుభ్రత

విశాఖపట్నం, : మైక్రో పాకేట్స్ ననుసరించి నగర పరిశుభ్రతకు దోహదపడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. 35వ వార్డు రాంజీ ఎస్టేట్ స్వీపర్స్ కాలనీని సందర్శించి పలు సూచనలు చేశారు. డ్రెయిన్లు, గెడ్డలలో పూడిక తొలగించి చెత్త లేకుండా, మురుగుకు ఆటంకం లేకుండా చూడాలని ఆదేశించారు. డ్రమ్ములలో నీరు పరిశీలించారు. డ్రమ్ములుపై గుడ్డలు లేదా మూతలు వేసి ఉంచడం ద్వారా దోమల ఉత్పత్తి, వ్యాప్తి జరగకకుండా చూడుకోవాలని కోరారు. అదేవిధంగా చెత్తను ఎక్కడికక్కడ పడవేయరాదని, చెత్త రవాణా, సేకరణ లేకుండా డంపర్‌బిన్లు తొలగించవద్దని ఆదేశించారు. అదేవిధంగా ప్రజల విజ్ఞప్తి ప్రకారం అంబేద్కర్ కమ్యూనిటీ హాలు మరమ్మత్తులు చేయాలని కోరగా త్వరలో చేయిస్తానని పేర్కొన్నారు. గెడ్డలలో, కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలు స్వయం నియంత్రణ పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిటీ టాయిలెట్స్‌ను పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. 37వ వార్డులో చెత్త రవాణా, గెడ్డల పూడిక తొలగించాలని కోరారు.

పారిశుధ్యం పనులను సక్రమంగా నిర్వహణ, పర్యవేక్షణ లేకుండా విధులు నిర్వర్తిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ మేస్త్రీలకు వారం రోజుల జీతం కట్ చేయాలని ఏ.యం.ఓ.హెచ్ రాజేష్‌ను ఆదేశించారు. పర్యటనలో ఇఇ నరశింహారావు, ఏసిపి లింగేశ్వరరెడ్డి, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నరేశ్‌పై రాజశేఖర్ అసంతృప్తి



హైదరాబాద్: మా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడిగా నరేశ్ ప్రమాణస్వీకారం చేస్తూ నేను అసోసియేషన్ కోసం బాగా కష్టపడతానని మాటిస్తున్నాను అని పేర్కొన్నారు. నరేశ్ ప్రమాణ స్వీకారం చేసిన తీరుపై సినీనటుడు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నరేశ్ మాట్లాడిన ప్రతి మాటలో నేను అనే పదం ఉందని.. ఎక్కడా మేము అని ఆయన పేర్కొనలేదంటూ రాజశేఖర్ అభ్యంతరం తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో మాట్లాడటం నాకు ఇష్టం లేదు. నరేశ్ అన్నీ మాట్లాడేశారు అని చెబుతూ రాజశేఖర్ మైక్ ఇచ్చేసి పక్కకు వెళ్లిపోయారు. ఆ తర్వాత మళ్లీ తన సతీమణి జీవిత చేతిలో నుంచి మైక్ అందుకుని.. నేను మాట్లాడటానికి చాలా ఉంది. మీకు ఓపిక ఉంటే వినొచ్చు. నరేశ్ నేను నేను అన్న మాట వాడి ఉండకూడదు. మేము అని మాట్లాడాలి. నేను ఈ కార్యక్రమానికి రావాలనుకోలేదు. నరేశ్ వచ్చి పిలిచారు.. ఆయన నాకు మంచి మిత్రుడు కాబట్టి వచ్చాను. అందరం కలిసే ఈ అసోసియేషన్ ఎన్నికల కోసం పనిచేశాం. కాబట్టి మున్ముందు నరేశ్ మాట్లాడేటప్పుడు నేను అని కాకుండా మేము అని మాట్లాడితే బాగుంటుంది అని రాజశేఖర్ వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతున్నప్పుడు నరేశ్ పక్కనుంచి.. నేనేదో సరదాగా అన్నాను. మనమందరం కలిసే చేశాం అంటూ ఆయన్ను సముదాయించేందుకు ప్రయత్నించారు.

# వైయస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



నాతవరంః వైయస్.జగన్మోహనరెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నర్సీపట్నం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభ్యర్ది పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. శుక్రవారం నాతవరం మండలం జగ్గంపేట, పికె.గూడెం, గునుపూడి, గొలుగొండపేట, సరుగుడు, చమ్మచింత గ్రామాల్లో గణేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జగన్ వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందు బాటులోనే ఉంటూ నిరంతరం ప్రజాసేవకే అంకితమయ్యానని, జగన్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజల మధ్యన ఉండి పార్టీ కార్యక్రమాలను మీ ముందుంచామని ఇక మీరిచ్చే తీర్పుతోనే రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో మాదిరి ప్రజాసంక్షేమ పాలన వస్తుందని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంకంరెడ్డి జమీలు, శెట్టి నూకరాజు, పైల పోతురాజు, షేక్ రజాక్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్నను గెలిపించండి

## సంక్షేమ రాజ్యాన్ని స్థాపించండి

## వైఎస్సార్ సీపీ అభ్యర్థి అప్పలరాజు



పలాసః వైఎస్సార్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని, వారిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టి రాజన్న రాజ్యానికి పునఃస్థాపితం చేయాలని పలాస వైఎస్సార్ సీపీ అభ్యర్థి సీదిరి అప్పలరాజు తెలిపారు. శుక్రవారం అప్పలరాజు తన బంధుగణం, అభిమానులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. కాశీబుగ్గ రైల్వే స్టేషన్ వద్ద నుండి బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయం వరకు సాగిన ర్యాలీ అనంతరం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రేకెత్తే విధంగా అప్పలరాజు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. జగన్ - సేదిరి నాయకత్వం వర్థిల్లాలి అని అభిమానులు నినదించారు. ఈ ర్యాలీ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఒకప్పుడు దివంగత నేత వైఎస్ఆర్‌కు ఓటు వేసి రాజన్న రాజ్యాన్ని తీసుకువచ్చారు.. ఇపుడు జగనన్నకు ఓటు వేసి సంక్షేమ రాజ్యానికి నాంది పలకాలని అప్పలరాజు పిలుపునిచ్చారు. అప్పలరాజు నామినేషన్ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వర్గీయులు, అభిమానులు, కార్యకర్తలు జనసందోహంగా పాల్గొన్నారు.

# వాసుపల్లి అందరివాడు



విశాఖపట్నం : కులాలు, మతాలకతీతంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అందరికీ సమానంగా సంక్షేమ ఫలాలు అందించారు, సమస్యలు పరిష్కరించారు. ముస్లీం సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తోన్న వాసుపల్లినీ మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని దక్షిణంలోని ముస్లింలు భరోషా అందించారు. ఎన్నికల - ప్రచారంలో భాగంగా వాసుపల్లి గణేష్ కుమార్ శుక్రవారం ముస్లింలను కలుసుకున్నారు. జగదాంబ సెంటర్ పరిపాలిపేట, కోటవీధి, అంబుసరంగు వీధి, ఫెర్రివీధి తదితర ప్రాంతాల్లోనీ ముస్లింలను కలుసుకున్నారు. ఐదేళ్ల మీమధ్యలోనే ఉంటూ మీకోసం శ్రమించానని.. మరోమారు ఆశీస్సులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలంతా ఆయనకు.. సాధరంగా స్వాగతం పలికారు. కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించాని కితాబునిచ్చారు. ముస్లింలకు అందుబాటులో ఉంటూ ముస్లీంల కోసం.. ప్రత్యేకంగా ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరించారని ముస్లింలంతా కొనియాడారు. మీకే ఓటు వేసి మిమ్మల్ని మళ్లీ గెలిపించుకుంటామని భరోషా అందించారు. ఎమ్మెల్యే వాసుపల్లి అందరివాడు అని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లీం సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించామన్నారు. సంక్షేమ ఫలాలు వారికి అందించడంలో తీవ్రంగా కృషి చేశామన్నారు. కంప్యూటర్, టైలరింగ్ వంటి జీవనోపాధి కోర్సుల్లో శిక్షణను ఇప్పించామన్నారు. శిక్షణ అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు అందించా మన్నారు. ఖాజీలకు గౌరవ వేతనం అందజేస్తు న్నామన్నారు. మజీ దులు, దర్గాలు ఆధునీకరిం చామన్నారు. పాతపోస్టాఫీసు దగ్గరున్న షాథకానాను రూ.50 లక్షలతో ఆధునీకరిస్తున్నట్లు వెల్లడించారు. జప్తుల్లా, చిన రెహమాన్, హనీఫ్ రహీంతుల్లా అప్పర్ఖాన్, బాబీ, ఫైజల్ రెహమాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**26వ వార్డు అధ్యక్షుడు బుచ్చా రాముర్రెడ్డి** ప్రచారం నిర్వహించారు. పోలీస్ బెరాక్స్ వద్ద చిరు వర్తకులను, పూర్ణామార్కెట్లోనీ కూళీలను, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాసుపల్లి తనయుడు వాసుపల్లి సూర్య ఎన్నికల ప్రచారం చేస్తారు.

# జనసేన సిద్ధాంతాలకు యువత ఆకర్షణ

యలమంచిలి రూరల్ః జనసేన పార్టీ సిద్ధాంతాలకు యువత ఆకర్షిస్తుందని ఆ పార్టీ నేత సుందరపు సతీష్ అన్నారు. ఈ మేరకు జనసేనలో పలువురు చేరారు. పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి జనసేనకు మంచి ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శ్రీను, లోవరాజు తదితరులు ఉన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రోలుగుంటః రాజకీయ పార్టీల నేతలు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉమా మహేశ్వరావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలన్నారు. సెక్షన్ 30 పోలీసు చట్టం 1861 ప్రకారం రాజకీయ పార్టీలు, ధర్నాలు, ర్యాలీలు బహిరంగ సమావేశాలు అనుమతి లేకుండా నిర్వహించరాదన్నారు. అలాగే ఇళ్లపై పార్టీ జెండాలు పెట్టరాదని, ఓటర్లను మద్యం, నగదుతో ప్రలోభాలకు గురి చేయకూడదన్నారు. ఇప్పటి వరకు మండలంలో సుమారు 200కు పైగా బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.

# సిపిఐ నాయకుల రాజీనామా

కొయ్యూరుః సిపిఐకి జిల్లా సమితి సభ్యులు బడుగు రమేష్, మండల సహాయ కార్యదర్శి నీలాపు సూరిబాబు, గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్య దర్శి గోకిరి చిన్నారావు రాజీనామా చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పోత్తూరు తాతారావు, చీడిపాలెం మాజీ సర్పంచ్ లోతా జోగిరాజు, నాయకులు కె.గోపాల్, శేషుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జనసేన అభ్యర్థి బాలరాజుకు అనుకూలంగా ప్రచారం చేయడం ఇష్టం లేక కార్యకర్తల ఒత్తిడి మేరకు పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు.

ఈ నెల 23న పాడేరులో జగన్ సమక్షంలో వైకాపాలో చేరనున్నట్లు పేర్కొ న్నారు.

# ఇనుస్ట్రుమెంటేషన్ లాబ్ ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఇనార్గానిక్, అనలిటికల్ కెమిస్ట్రీ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇనుస్ట్రుమెంటేషన్ లేబరేటరీని వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శుక్రవారం ఉదయం ప్రారంభించారు. రూ కోటి యూజీసీ శాప్ నిధులతో అధునాత లాబరేటరీని, ఉపకరణాలను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ వర్సిటీలో జరుగుతున్న పరిశోధనలను పరిశీలించి నిధులను మంజూరు చేసిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు విభాగంలో జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, ఆర్అండ్‌డి డీన్ కె.వెంకట సుబ్బయ్య, యూజీసీ శాప్ సమన్వయకర్త ఆచార్య కె.బసవయ్య, విభాగ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రియల్ 15లోగా

# ఆసెట్, ఆఈట్‌కు దరఖాస్తు చేయాలి

ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఇంజనీరింగ్ కళాశాలలో సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆఈట్, ఏయూలో, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సులకు నిర్వహించే ఆసెట్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రవేశాల విభాగం ఇంచార్జి సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఏప్రియల్ 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ 1000 అపరాధ రుసుముతో ఆసెట్‌కు, రూ 1500 అపరాధ రుసుముతో ఆఈట్‌కు ఏప్రియల్ 25వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. దరఖాస్తులో దొర్లిన తప్పులను ఏప్రియల్ 25 నుంచి 27వ తేదీ వరకు సరిచేసుకునే అవకాశం కల్పిస్తారు. హాల్‌టికెట్లను ఏప్రియల్ 28వ తేదీనుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుంది. పరీక్షలు మే నెల 9వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయన్నారు. విద్యార్థులు www.auvspdoa.in, www.andhrauniversity.edu.in వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



సాగర్‌నగర్ః స్థానిక చంద్రంపాలెం మండల పరిషత్ ప్రమిరీ స్కూల్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇజనీరింగ్ (ఇ.సి.ఇ) ఎన్ఎస్ఎస్ యునిట్ 15 వలంటీర్ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకమైన శిభిరం శుక్రవారం గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జ.డి.బాలాజీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి పాఠశాలలో కంప్యూటర్ పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్ధం చేసుకోవాలన్నారు.ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యాతను మరవకూడదన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ టెక్నిక్స్, మొబైల్ టెక్నిక్స్, మంచి అలవాట్లును, ఉన్నత చదువులు గూర్చి వివరించారు.

కార్యక్రమంలో విశాఖ ఐ వైద్య బృందం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత కళ్ళ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సహితం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.వెంకటేశ్వరావు, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై జయశ్రీ, ఇసిఇ ప్రొఫెసర్ జే.బి.సెవిన్తలెన్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎమ్.చిష్టి, డాక్టర్ బి.సూరిబాబునాయిక్ శిభిరంలో పాల్గోన్నారు. ప్రత్యేక శిభిరంలో బాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు జల సంరక్షణపై అవగాహన కల్పించారు.

# నేడే భీమిలి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ చాటింపు

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మఅమ్మవారి గుడివద్ద శుక్రవారం తెల్లవారి అమ్మవారి తమ్ముడు పోతురాజు విగ్రహంకు ఆలయ వంశపారంపర్య పూజారి చౌదరి సత్యరాజు పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకాలమ్మవారి మహోత్సవాలు నేపెద్యంలో ఈ రోజు అనగా శనివారం అర్ధరాత్రి 12 గంటలకు అమ్మవారి గరగను తంగేడు పూలతో అలకరించి గుడివద్ద నుంచి గ్రామ పురవీదుల గుండా వివిద నేలవేషాలు బాణాసంచా తో గరగను వూరేగించి పాత బస్సు స్టాండ్ వద్ద వున్న చదునుపట్టు వద్ద పెడతామని ఆలయ పూజారి తెలిపారు.

# యువతను మానవ వనరులుగా తీర్చిదిద్దాలి

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా విశ్వవిద్యాలయంః దేశ యువతను విలువైన మానవ వనరులుగా మలచాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో జాతీయసేవా పథకం, భూమిక విమెన్స్ కలెక్టివ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు' యూత్ అండ్ సివిక్ ఎంగేజ్‌మెంట్- పర్స్పెక్టివ్స్ అడ్ ప్రోస్పెక్ట్స్' ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి, ప్రగతిలో భారత్, చైనాలు పోటీ పడతాయన్నారు.దేశానికి యువతే ఆశగా నిలుస్తుందన్నారు. యువతను సక్రమంగా తీర్చిదిద్దడం ఎంతో అవసరమన్నారు.

సదస్సు సంచాలకులు ఆచార్య ఆర్.డి సంపత్ కుమార్ మాట్లాడుతూ యువతను దృష్టిలో ఉంచుకుని సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిపుణులైన మేధావుల యువతను తీర్చిదిద్దే దిశగా తగిన సూచనలు అందిస్తారన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ యవశక్తిలోభారత్ ప్రపంచంలోనే నెంబర్ 1గా నిలుస్తోందన్నారు. మానవ వినులకు కేంద్రంగా భారత్ ఆవిర్భవిస్తోందన్నారు. యువతకు సక్రమంగా మలచితే వారు అద్భుతాలు చేసే అవకాశం కలుగుతుందన్నారు.ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఎం.రామ క్రిష్ణ మాట్లాడుతూ యువతకు అవసరమైన మానసిక స్థైర్యాన్ని అందించడం ఎంతో అవసరమన్నారు. లక్ష్యాన్ని చేరుకునే మార్గాన్ని యువతకు చూపడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇ.ఏ.ఎస్ శర్మ, నెవైకె సంఘటన్ వైస్‌చైర్మన్ ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వీసీ ఆచార్య కె.వి రమణ, సదస్సు సహ సంచాలకులు పి.ప్రశాంతి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

# జలవనరుల సంరక్షణ ప్రగతికి దోహదం

## గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌చంద్రబాబు



సాగర్‌నగర్ః ప్రపంచ వ్యాప్తంగా భుతాపం పెరిగిపోతూ నీటి వనరులపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపద్యంలో జలవనరుల సంరక్షణపై నిశిత దృష్ఠ పెట్టడం ప్రగతికి దోహదపడుతుందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ఎమ్.శరత్‌చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగం శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రసంగించారు. మంచినీటి వనరుల లభ్యత భవిష్యత్తులో పెద్ద సమస్య కానున్నదని, వాన నీటి సంరక్షణ ద్వారా భుగర్బ జలాలను కాపాడుకోవడం పర్యావరణ రక్షణకు చర్యలు చేపట్టడం అవసరమన్నారు. పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ 2030 నాటికి సుస్థిర అభివృద్ధి ప్రణాళికను ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ వి.సరిత, డాక్టర్ కె.సురేష్ కుమార్, డాక్టర్ బి.పద్మావతి, పరిశోధక విద్యార్థులు పాల్గోని జల సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

# భీమిలిని అభివృద్ధిలో ముందు వుంచుతా - అవంతీ

భీమునిపట్నం : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజిక వర్గ అసెంబ్లీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి) సింహాద్రి అప్పన్న దీవెనలతో , తన అనుచరవర్గంతో భీమునిపట్నం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ ధాఖలు చేశారు.ఈ సందర్భంగా నాయ కులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో భీమిలి పురవీధులను హోరెత్తించారు. సరిగ్గా.11:40 నిమిషాలకు నామినేషన్లు సమర్పించారు. అనంతరం భీమిలి బీచ్ తీరాన భారీ బహిరంగ సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా స్తానికుడినే అని గత పదేళ్ళుగా.భీమిలి లోనే ఉంటున్నానని, ఎవర్నీ బెదిరించడం తనకు చేత కాదని, సెటిల్మెంట్లు చేయడం అస్సలు తెలియదని సబ్బంహరిని ఉద్దేశించి మాట్లాడారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య గురించి ప్రస్తావిస్తూ. జగన్ పై తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు. రాజశేఖర్ రెడ్డి గాని జగన్ మోహన్ రెడ్డి గాని ఎవరినైనా హత్య చేశారా, చంద్రబాబునాయుడు గారు గుండెలమీద చేయి వేసుకొని చెప్పగలరా వంగవీటి మోహన్ రంగా హత్య లో మీ హస్తం లేదని చెప్పగలరా, ఎన్టీఆర్ చావుకి కారణం చంద్రబాబు కాదా అని ఎద్దేవా చేశారు. మొదటిగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి భీమిలి నియోజికవర్గ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేసారు. గతంలో భీమిలి ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు అని గుర్తు చేశారు. నేను ఎం ఎల్ ఎ గా వున్నప్పుడు భీమిలి నియోజిక వర్గాన్ని 650 కోట్లు తో అభివృద్ధి పదం లో నడపటం జరిగిందని. భీమిలి ప్రజలకు నిత్యం



నేను భీమిలి లో వుంటూ సేవ చేస్తానని చెప్పారు. ప్రస్తుతం భీమిలి గత పాలనలో అవినీతి లో కూరుకుపోయిందని, భీమిలి ప్రజలుయొక్క ఆశీర్వాదం తో భీమిలిని అభివృద్ధి లో ముందు వుంచుతాను అని ప్రమాణం చేశారు. అలాగే చిట్టివలస జూట్ మిల్ కార్మికుల బకాయిలుని పరిష్కరిస్తానని అలాగే తగరపువలస కు ఆర్టీసీ కాంప్లెక్స్ నియమిస్తానని, భీమిలి బీచ్ ని ఆర్ కే బీచ్ తో సమానంగా అభివృద్ధి చేస్తానని, అన్నారు. అలాగే ఆనందపురం రైతులకు కోల్డ్ స్టోరేజ్ నియమిస్తానని తెలిపారు ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదములు తెలియజేసారు ఇందులో నాయకులు దాట్ల పెద్దబాబు, చెన్నా దాసు , జీవీఎంసీ మధురవాడ నాయకులు పోతిన వరం, వేంపాడ.శ్రీనివాస్ రెడ్డి , ఎస్.కరుణాకర్ రెడ్డి ,సి.హెచ్ భాస్కర్ రెడ్డి ,జీరు వెంకట్ రెడ్డి ,వి, కొండా బాబు , ఎ.నరసింగరావు, జగ్గుబల్లి ప్రసాద్ , నమో నారాయణమ్మ, అప్పికొండ. అప్పలనాయుడు , మైలపల్లి. షణ్ముఖ రావు , కె. రామ నాయుడు , చెల్లూరి.గౌరినాయుడు, తదితరులు పాల్గొన్నారు

# విజయభాను

## సంపాదకీయం

### క్రీడల్లో వైషమ్యాలు

భారత్, పాకిస్థాన్ వైషమ్యాలు క్రమంగా క్రీడారంగంలోకి కూడా చొరబడటం బాధాకరం. ఈ నెల 23న ప్రారంభమయ్యే ఐపీఎల్ ఆటలను తమ దేశంలో ప్రసారం చేయకూడదని పాకిస్థాన్ నిర్ణయించింది. అంతకుముందు పాకిస్థాన్ సూపర్‌లీగ్ ప్రసారాలపై భారత్ వేటు వేసినందుకు ఇది స్పందనగా చెబుతున్నది. క్రీడలను రాజకీయాలకు అతీతంగా ఉంచాలనేదే తమ అభిమతమని, కానీ భారత్ తీసుకున్న వైఖరి వల్ల తాము కూడా అదే రీతిలో స్పందించవలసి వస్తున్నదని పాకిస్థాన్ అంటున్నది. ఆస్ట్రేలియాతో ఆడిన క్రికెట్ ఆటల్లో భారత క్రీడాకారులు సైనిక టోపీలు ధరించినందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు పాకిస్థాన్ ఫిర్యాదు కూడా చేసింది. మాజీ కెప్టెన్ గౌతమ్ గంభీర్ వాదనలు వింటుంటే జూన్ 16న మాంచెస్టర్‌లో జరిగే ప్రపంచకప్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ తలపడుతుందా బహిష్కరిస్తుందా అనే అనుమానం కలుగుతున్నది. పాకిస్థాన్‌ను బహిష్కరించాలనే వాదనలు క్రీడారంగం నుంచి వినిపిస్తున్నప్పటికీ, దీనివెనుక రాజకీయ పెద్దలు ఉన్నారా అనే సందేహం తలెత్తుతున్నది. దేశాల మధ్య క్రీడలను ప్రోత్సహించడంలోని అంతర్యమే వైషమ్యాలను తగ్గించడం కోసం. క్రీడారంగంలోకి వైషమ్యాలను చొప్పించాలనే ప్రయత్నాలు అగ్రరాజ్యాలు చేసినా సఫలం కాలేదు. అందువల్ల పాకిస్థాన్‌పై ప్రతీకారాన్ని క్రీడారంగం ద్వారా తీర్చుకోవాలనుకునే వారు తత్ఫలితాలు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకుంటే మంచిది. పాకిస్థాన్‌ను క్రీడల నుంచి బహిష్కరించాలనే మన దేశ విజ్ఞప్తికి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నుంచి స్పందన రాలేదు. దీనికితోడు మన దేశంలో (పాకిస్థాన్ ఆటగాళ్ళకు వీసా నిరాకరించిన అనంతరం) జరిగిన షటింగ్ కాంపిటీషన్‌కు 2020లో టోక్యో ఒలింపిక్స్‌లో పోటీపడే అర్హత లేకుండా చేసింది.

ఉగ్రవాదులను ఉసిగొలుపుతూ బరితెగించిన పాకిస్థాన్‌ను విశ్వవేదికలపై దోషిగా నిలబెట్టే నైతికతను ప్రదర్శించవలసిన మన దేశం, ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటున్నది. దీంతో ప్రతి అడుగులో పాకిస్థాన్ మనకు నీతులు చెప్పే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇప్పటికైనా మన విధానకర్తలు అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ఠ మసకబారకుండా, మన ప్రయోజనాలను సాధించుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించాలె. భారత్ చేసిన పనిని ఐఓసీ ఘాటుగా తప్పుపట్టింది. భారత్ చేసిన పని ఒలింపిక్ చార్టర్ ప్రాథమిక సూత్రాలకు, వివక్షా వ్యతిరేక సూత్రాలకు, ఒలింపిక్ ఉద్యమ వైఖరికి విరుద్ధమైనదని స్పష్టం తన ప్రకటనలో తప్పుపట్టింది. అంతర్జాతీయ క్రీడలకు ఆటగాళ్ళను వివక్షకు అతీతంగా అనుమతిస్తామని రాతపూర్వక హామీలు ఇచ్చేంత వరకు, భారత్‌లో అంతర్జాతీ య క్రీడా కార్యక్రమాలను నిర్వహించే విషయ మై చర్చలను నిలిపివేయాలని ఐఓసీ కార్యవర్గ బోర్డు నిర్ణయించింది. పాకిస్థాన్‌తో పోలిస్తే భార త్ ఆర్థికంగా, సైనికంగా బలమైన దేశమే. కానీ అంతకన్నా సైన్యంతో నిమిత్తం లేకుండా పాకిస్థాన్‌ను సాంస్కృతికాది రంగాల్లో (సాఫ్ట్ పవర్) ప్రభావితంచేసే శక్తి భారత్‌కు పుష్కలంగా ఉన్న ది. ఇటీవలి కాలంలో సైనిక శక్తికన్నా సాఫ్ట్ పవర్ ప్రధానమైనదిగా గుర్తింపు పొందింది. ఉదాహరణకు ప్రచ్ఛన్న యుద్ధకాలంలో సోవియెట్ యూనియన్ మనకు అత్యంత మిత్రదేశమైనా భారతీయ సమాజాన్ని అమెరికా సమాజమే ఎక్కువగా ఆకట్టుకొని మన ఆలోచనలపై ఆధిపత్యాన్ని సాధించగలిగింది. భారతీయ సినిమాలు, టీవీ సీరియల్స్ మొదలైనవి పాకిస్థాన్‌ను అమితంగా ప్రభావితం చేస్తాయి. పైగా ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచంలో భారత్‌కు నైతికశక్తి ఉన్నది. పాకిస్థాన్ ప్రజలు కూడా భారత ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని అంగీకరించక తప్పని పరిస్థితి. పాకిస్థాన్ ప్రభుత్వం ఎంత కయ్యానికి దిగినా పాశ్చాత్య దేశాల దౌత్యనీతిని పుణికి పుచ్చుకున్న భారత్ అక్కడి సమాజాన్ని ప్రభావితం చేయగలదు. కానీ ఈ మార్గం ఎంచుకోకుండా పాకిస్థాన్ ప్రభుత్వం రెచ్చగొట్టే కొద్దీ రెచ్చిపోయి పాకిస్థాన్ నిర్దేశించిన బాటలో పయనించడం వల్ల మన దేశమే ఇరుకునపడుతున్నది. పాకిస్థాన్‌ను ఏకాకిగా చేస్తున్నామా లేక సరైన వ్యూహం లేకుండా మనమే ఏకాకులుగా మారిపోతున్నామా అనేది ఆలోచించాలె. పాకిస్థాన్‌తో ఆడకూడదని వాదిస్తున్న కొందరు క్రీడాకారుల ఆగ్రహం కూడా అర్థం చేసుకోదగినదే. దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయించేది ఆవేశం నిండిన క్రీడాకారులు కాదని గ్రహించాలె. విదేశాంగ విధానం పాలకుల రాజనీతికి, దౌత్య చతురతకు సంబంధించినది. అగ్రరాజ్యాల ఆర్భాటాల మధ్య, అలీనోద్యమాన్ని దిగ్విజయంగా నడిపి, కేవలం నైతికశక్తితో ప్రపంచాన్ని మెప్పించిన ఘన చరిత్ర మన విదేశాంగ విధానానికి ఉన్నది.

## అట్టహాసంగా అయ్యన్న నామినేషన్



నర్సీపట్నం : నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఉదయం అయ్యన్న ఇంటి వద్ద నుంచి భారీ ఎత్తున వేలాది మంది కార్యకర్తలు, నాయకులు, టీడీపీ అభిమానులు తరలిరావడంతో నర్సీపట్నం పసుపుమయం అయింది. అక్కడ నుంచి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంకు చేరుకొని అక్కడ నామినేషన్ వేశారు. నర్సీపట్నం నియోజకవర్గ ఎన్నికల రిటన్నింగ్ అధికారి అయిన ఆర్డీవో ఆర్.గోవిందరావుకు నామినేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అయ్యన్న చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న సోదరుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, మాకవరపాలెం నాయకులు యర్రాపాత్రుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



డాబాగార్డెన్స్: విశ్వబ్రాహ్మణుల, స్వర్ణ కారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. విశాఖ దక్షిణం 24వ వార్డు శివాలయం వీధి, వసంతరావు వీధి, చిన్నమ్మ వారి వీధి, కంచర వీధి తదితర ప్రాంతాల్లో ఆయన శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒకప్పుడు బంగారం వ్యాపారానికి పాత నగరం ఖ్యాతి గడించిందన్నారు. బంగారం కొనాలన్నా, నగలు చేయించుకోవాలన్నా.. విశాఖ ప్రజలంతా ఇక్కడికే వచ్చేవారని గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా బంగారం వ్యాపారాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బంగారం దుకాణాలు మూతపడ్డాయన్నారు. జీవన ఉపాధి కోల్పోయి స్వర్ణకారులు దయనీయ పరిస్థితుల్లో చిక్కుకుపోయారని విచారం వ్యక్తం చేశారు. స్థానికులు తమ గృహాలను అమ్ముకొని దూరంగా పారిపోయే ప్రమాదకర పరిస్థితులు తీసుకు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విశ్వబ్రాహ్మణులు స్వర్ణకారుల దయనీయ పరిస్థితులపై దృష్టి పెట్టామన్నారు. వారికి జీవనోపాధి కల్పించడం, ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కనక మహాలక్ష్మి దేవస్థానం ట్రస్టీ గనగళ్ల సత్యవతి, వార్డు అధ్యక్షుడు గోడి నరసింహాచారి, మహిళా నాయకురాలు బెహరా వెంకట రత్నం, బెహరా శ్రావణి పాల్గొన్నారు.



*విశాఖ శ్రీ శారదాపీఠం లో రాజశ్యామల అమ్మవారిని దర్శించి శ్రీచరణులు ఆశీస్సులు పొందిన విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ వై.కా.పా అభ్యర్థి అక్కరమని విజయనిర్మల....*

## 10వ తరగతి లో వెనుకబడిన 50 మంది విద్యార్థులకు సహాయం

భీమునిపట్నం : తగరపువలస , సంతపేట ,అంబేద్కర్ పాఠశాలలో లో వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న 10వ తరగతి లో వెనుకబడిన 50మంది విధ్యార్థులకు ఒక మాస్టర్ ని నియమించి వారికి విధ్యనందించిన విధ్యాధాత వైసిపి నాయికులు వెంపాడ శ్రీనివాసరెడ్డి ని విద్యార్థులు సన్మానం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నేను చేసిన ఈ చిన్న సాయంతో మీరు ఉన్నత మైన చదువులు చదువుకొని మీ తల్లిదండ్రులకు పేరు తెచ్చి మీరు కూడా నాలా ఎంతో మందికి బాసటగా నిలవాలి అని అన్నారు.

విద్యార్థులకు సహాయాన్ని అందించిన ఆయనికి వుయ్ కేర్ యు అధినేత ఎన్ ఏ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ మాకు సహాయం అందిస్తే మంచి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాసరెడ్డి , వాండ్రాసి సతీష్ , కొయ్య వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గంపల గిరిధర్ నామినేషన్

### భారీగా తరలివచ్చిన జనసైన్యం

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ



విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్య ర్థిగా గంపల గిరిధర్ శుక్ర వారం ఉదయం తన నామి నేషన్ పత్రాలను దాఖలు చేశారు. ముందుగా ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ పూల మాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పిం చారు. అక్కడి నుంచి జనసైనికులతో భారీ ఊరేగింపుగా వెళ్లి మధ్యా హ్నం 12 గంటలకు టర్నర్ చౌలీలోని తహశీల్దార్ - కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులతో పాటు, సీపీఎం, సీపీఐ, బీఎస్పీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నామినేషన్ వేసిన అనంతరం గంపల గిరిధర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దక్షిణ నియోజకవర్గం పై తనకు సంపూర్ణ అవగాహన వుందని, తన ఇక్కడి నుంచి శాసన సభ్యు నిగా ప్రాతి నిధ్యం వహించే అవకాశం ఇస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. అనేక మంది పాలకులు - మారిన నియోజకవర్గంలో అనేక సమస్యలు అపరిష్కృతంగానే వున్నాయన్నారు. చిత్తశుద్ధి గల నాయకులకు ఇంతవరకు ఇక్కడ అవకాశం రాకపోవడం వలనే ఈ పరి స్థితులు వచ్చాయన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు వున్నారని, అయితే ప్రభుత్వ పరంగా వారికి తగిన న్యాయం జరగడం లేదన్నారు. ముఖ్యంగా మత్య కారుల పరిస్థితి మరీ దారుణంగా వుందన్నారు. వారి సంక్షేమానికి, అభివృద్ధిని పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. జనసేన అధికారంలోకి వస్తే అందరి సమస్యలు పరిష్కారం అవుతా యన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, నైతిక విలువలతో కూడిన పార్టీ అని, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తాయన్నారు. పవన్ కల్యాణ్ ముఖ్య మంత్రి అయితే రాష్ట్రం ప్రగతిబాట పడుతుందన్నారు. అవినీతి రహిత సమాజం పవన్ వలనే సాధ్యమన్నారు. ప్రజలు తమను ఆశీర్వదిం చాలని, తనను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిం చడంతో పాటు, పవన్ ముఖ్యమంత్రి అయ్యేలా దోహదపడాలని గంపల పిలుపునిచ్చారు.



విశాఖపట్నం సిటీ ప్రచార కమిటీ అధికార ప్రతినిధి ( వైఎస్ఆర్ సీపీ ) సీపాన రాము ఆధ్వర్యంలో ఇంటింటికీ కేకే రాజు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మురళీనగర్ రామాలయంలో పూజలు నిర్వహించి జెండా ఊపి 39వ వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ సెక్రటరీ రొయ్య వెంకట రమణ, జాయింట్ సెక్రటరీ పైడి శ్రీనివాస్, మరియు మోతివలస సుజాత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ కాంగ్రెస్ అభ్యర్థిగా హైదర్ ఆలీ సింక



విశాఖ సిటీ : విశాఖ సిటీ దక్షిణ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా హైదర్ ఆలీ సింకను ప్రకటించారు. పాతనగరానికి చెందిన హైదర్ ఆలీ సింకా ఎమ్మెల్యేగా 31వ వార్డు కార్పొరేటర్‌గా కూడా పని చేశారు. ఈ నెల 25వ తేదీన జగదాంబ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి భారీ జనసమీకరణతో బయలుదేరి చౌల్ట్రీ వద్ద తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

విశాఖపట్నం : ఉత్తరాంధ్ర నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు నగరంలో శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోను, జూనియర్ కళాశాలలోను తదితర ఉపాధ్యాయ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించారు.

## భీమిలిలో కోలాహలంగా నామినేషన్లు





భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం లో ప్రధాన రాజకీయ పార్టీలు తెలుగుదేశం, వై.ఎస్.ఆర్.సి.పి, జనసేన పార్టీలు శుక్రవారం నామినేషన్లు అట్టహాసం గా వేసారు. ప్రాంతం మంతా భారీ ఊరేగింపులతో బాణాసంచాలతో మారు మ్రోగింది. ప్రధాన పక్షాల అభ్యర్థులందరూ నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలని నిర్ణయించు కోవడంతో భీమిలిలో భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యింది. అన్ని మండలాలు, గ్రామాల నుంచి మూడు పార్టీల అభిమానులు భారీ సంఖ్యలో రావడంతో సామాన్య జన జీవనం స్తంభించింది. బైక్ ర్యాలీలు, కారు ర్యాలీలతో భీమిలి కోలాహలంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈ రోజు స్థానిక తహసిల్దారు కార్యాలయానికి భారీ ఊరేగింపుతో వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కె,బాలా త్రిపుర సుందరి వద్ద తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా భీమిలీ రోడ్లన్నీ అన్ని పార్టీల కార్యకర్తలతో జన సంద్రంగా మారాయి. టీడీపీ అభ్యర్థిగా సబ్బం హరి మూడు సెట్స్ నామినేషన్ పత్రాలు అందజేసారు, వైస్సార్ సీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాలుగు సెట్స్, జనసేన పార్టీ అభ్యర్థిగా పంచకర్ల నాగ సందీప్ రెండు సెట్స్, ఇండిపెండెంట్ పిరమిడ్ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా కడగల్ల అప్పలనాయుడు ఒక సెట్, అలాగే వైకాపా అభ్యర్థినిగా ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి రెండు సెట్స్ నామినేషన్లు దాఖలు చేశారు.

## అట్టహాసంగా టీడీపీ, వైసీపీ నామినేషన్లు



అనకాపల్లి : శుక్రవారం తెలుగుదేశంపార్టీ, వైసీపీ అభ్యర్థులు పీలా గోవిందసత్యనారాయణ గుడివాడ అమర్‌నాధ్ నామినేషన్లు అట్టహాసంగా వేసారు. రింగ్‌రోడ్‌లో ఉన్న వైఎస్ఆర్‌సిపి కార్యాలయం నుండి గుడివాడ అమర్‌నాధ్ మందిమార్బలంతో ఊరేగింపుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తన మాతృమూర్తి నాగమణి, అనకాపల్లి పార్లమెంట్ నియోజవర్గ పరిశీలకు దాడి రత్నకర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఆర్డీవో కార్యాలయానికి వచ్చి రిటర్నింగ్ అధికారి సూర్యకళకు నామినేషన్ పత్రాలు అందజేసారు. అలాగే తెలుగుదేశంపార్టీ అభ్యర్దిగా పోటీ చేస్తున్న పీలా గోవిందసత్యనారాయణ తన అనుచరులతో సుంకరమెట్ట జంక్షన్ నుండి ఊరేగింపుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేసారు. పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు, కశింకోట అనకాపల్లి మండలనేతలు నామినేషన్ల ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నాగజగదీష్, పలక సత్యనారాయణ, తదితరులు ర్యాలీకీ నాయకత్వం వహించారు.ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వైఎస్ ఆర్ సిపీ జెండాలు, కండువాలు, టోపీలతో కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశంపార్టీ వారు కూడా పసుపు జెండాలతో పాల్గొనడంతో రంగు రంగులతో రోడ్లు కలకలలాడాయి. ఏది ఏమైనా ప్రధాన అభ్యర్దులద్దిరూ శుక్రవారమే నామినేషన్ దాఖలు చేయడంతో ఒక్కసారిగా రాజకీయం వెడెక్కింది.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

# ప్రచారంలో హోరెత్తిస్తున్న తెలుగుదేశం పార్టీ



ములగాడ: ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులను ఒకే బాటలో నడిపించాలంటే అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి నన్ను మీ కుటుంబంలో సభ్యుడిగా గెలిపించాలని కోరుకుంటున్నాను ఇందులో భాగంగా శ్రీహరిపురం కోరమండల్ మసీదు వద్ద ముస్లిం సోదరులతో కలిసి శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని వారితో కలిసి ప్రార్థనలు చేసివారి యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అనంతరం కొత్త నక్కవానిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి హిమాచల్ నగర్ బర్మా కొనలి గణపతి నగర్ ఎక్స్ సర్వీస్ మెన్ కొనలిలో ఇంటింటా ప్రచారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం వస్తుందని మరల పార్టీ అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువగా చేస్తామని ముఖ్యంగా మహిళలకు తెలుగుదేశం పార్టీ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు

# రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ప్రారంభం

యానాం : శ్రీ సాయి జూనియర్ కాలేజ్, యానాం నందు 2018-19 సంవత్సరానికి సంబంధించి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంను కళాశాల రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యానాం ఎస్.ఆర్.కె.కాలేజ్ ప్రిన్సిపాల్ డా.జయరాజ్ దానియేలు హాజరు కావడం జరిగింది. శ్రీ సాయి జూనియర్ కాలేజ్ హానరరీ ఛైర్మన్ మంగా సత్యనారాయణ, ఛైర్మన్ నల్లం నాగబాబు, ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ సిహెచ్.కృష్ణ సుధాకర్, ప్రిన్సిపాల్ ఎం.లోవ రాజు, వి.సూర్యనారాయణ, పి.రాజేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, 75మంది వాలంటర్లీతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానంతం నెహ్రూ యువకేంద్రం వారిచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాఉ. ఎన్‌వైకె. ప్రతినిధులు మల్లాడి వెంకటరమణ, రామిచెట్టి సత్యనారాయణ, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి వైసీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అథీప్‌రాజ్ నామినేషన్‌కు సబ్బవరం మండలం నుండి వేలాదిగా తరలివెళ్లిన వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు



సబ్బవరం : పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి అన్నంరెడ్డి అథీప్ రాజ్ నామినేషన్ పర్వానికి శుక్రవారం సబ్బవరం మండలం నుండి వైసిపి నేతలు, కార్యకర్తలు, వేలాదిగా తరలివెళ్లారు. మండల కేంద్రంలో విశాఖజిల్లా వైసిపి బిసిసెల్ అధ్యక్షులు కొటాన రాము ఆధ్వర్యంలో ర్యాలీగా వైసిపి నేతలు, కార్యకర్తలు ర్యాలీని కొటాన రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ అథీప్‌రాజ్‌కు మద్దతుగా పెందుర్తిలో వైసిపి అభ్యర్తిగా నామినేషన్ వేయ డానికి అట్టహాసంగా వెళ్తున్నామని అన్నారు. పెందుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తప్పకుండా సాధిస్తామని అన్నారు. అథీప్‌రాజ్ మన ఎమ్మెల్యే అని ప్రజలు, యువకులు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

ఈ 20 రోజులు అథీప్‌రాజ్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. నాలుగైదు సార్లు ఎమ్మెల్యే చేసిన వారికి స్వస్తి చెప్పి యువకుడైన అథీప్‌రాజ్‌ను గెలిపిం చాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు తుంపాల అప్పారావు, వనం అచ్చెంనాయుడు, వడ్డాది అప్పలరాజు, కె రాజు, శరగడం రాజు,శరగడం అప్పల నాయుడు, బైలపూడి దేముడుబాబు, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) పరవాడ రమణ, ఎల్ కేశవరావు, టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారానికి మంత్రి మల్లాడి శ్రీకారం



యానాం : పుదుచ్చేరి పార్లమెంటు నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యరి&థ వి.వైద్యలింగం విజయాన్ని కోరుతూ పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం దరియాలతిప్ప రామాలయంలో వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో వేద పండితులు సమక్షంలో పూజలు నిర్వహించి 10మంది ఓటర్లను కాంగ్రెసుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారికి చేసిన అభివృద్ధి పనులు, కాంగ్రెస్ హస్తం గుర్తు, అభ్యర్థి ఫోటోతో ఉన్న కరపత్రాలను అంద జేశారు. తొలుత ఆయన స్వగృహం నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో ఊరేగింపు బయలుదేరారు. ఆయనకు విజయం చేకూర్చే చేతికే మోటార్ వాహనంపై మంత్రి మల్లాడి ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకే ఓటు వేయాలంటూ కార్యకర్తల నినాదాలతో దరియాలతిప్ప వరకు ర్యాలీ నిర్వహించారు. పూజలు అనంతరం ఓటర్లు ఉద్దేశించి మాట్లాడారు. ఎంతో అనుభవం వున్న సీనియరం కాంగ్రెసం నేత మాజీ సీఎం వి.వైద్యలింగంను రాహూల్‌గాంధీ సిఎం వి.నారాయణస్వామి కాంగ్రెసు కమిటీ ఎంపిక చేశారన్నారు.

రాబోయే రోజులలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, లేదా కాంగ్రెస్ మద్దతు ఏర్పడే ప్రభుత్వం ద్వారా ఎంపిక ఇచ్చే ప్రత్యేక హోదా సదుపాయాలు యానాంకు వర్తించేలా కృషి చేస్తానన్నారు. కేంద్రంలో అనేక ప్రాజెక్టులు, వైద్య, విద్య తీసుకువస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పుదుచ్చేరిలో అభివృద్ధికి ఆటంకంగా వున్న లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ శని పోతుందన్నారు. యానాం ఓటర్లకు చెప్పింది చేయడం చెప్పడం జరుగు తుందన్నారు. ఈ ఎన్నికలలో కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వాన్ని, మోడీని గద్దె దింపడానికి యానాం ఓటర్లు అత్యధిక ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు.



మళ్ళీ మన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని ఊరూరా తిరిగి నరవ పైడిరాజు శుక్రవారం విశాఖ జిల్లాలో వివిధ మండలాల్లో అనకాపల్లి కసింకోట వడ్లపూడి కణితి గ్రామం వాల్తేరు మరిన్ని గ్రామాలు తిరిగి నారా చంద్రబాబునాయుడు మనకి సెలూన్ షాప్ లాకు ఇచ్చే 150 యూనిట్లు కరెంటు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అలాగే శుక్రవారం రాష్ట్ర గవర్నమెంటు అన్ని సంక్షేమ కార్యక్రమాల్లో చేస్తున్నందున ఆ యొక్క సంక్షేమ కార్యక్రమాలు కూడా చక్కగా మన నాయి బ్రాహ్మణ లందరు ఉపయోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నరవ పైడిరాజు కోరారు మన నాయి బ్రాహ్మణ అందరూ ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని గెలిపించాలని కోరారు.

# విష్ణుకుమార్‌రాజు నామినేషన్‌కు తరలివెళ్లిన 40వవార్డు ప్రజలు



కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు శుక్రవారం ఉదయం నామి నేషన్ సమర్పిస్తుండటంతో జీవీఎంసీ 40 వ వార్డు బీజేపీ నాయకుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో వేలసంఖ్యలో కార్య కర్తలు తరలి వెళ్లారు. ఈమేరకు ర్యాలీగా బయల్దేరిన విష్ణు కుమార్ రాజు సీతమ్మధార తహశీల్దారు కార్యలయంలో ఎన్నికల రిటానింగ్ అదికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఉత్తర నియోజకవర్గం ప్రజల అభిమానం మరువలేనిదని అన్నారు .కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేసిన ఆయన తన గెలుపుకి కృషి చేస్తున్న బిజెపి వార్డు అధ్యక్షులకు , కార్యకర్తలకు , స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అబిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీమధ్యే ఉంటా..అభివృద్ధి చేస్తా...

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి గజపతిరాజు



విజయనగరం : ప్రజల ఆశీర్వాదంతో అఖండ మెజార్టీతో గెలిపించి శాసన సభకు పంపిస్తే ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో తీసుకుని వెళతానని విజయనగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి గజపతిరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణ పరిధిలోని 16, 17 వార్డుల్లో అదితి గజపతి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ప్రతీ ఇంటివద్ద హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. అదితి గజపతిరాజు ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబే రావాలన్నది రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందరికీ లబ్ధిచేకూరుస్తుండడంతో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో విజయనగరం నియోజకవర్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వం మరింతగా అభివృద్ధి చేస్తుందన్నారు. తన తండ్రి అశోక్ గజపతిరాజు, తన నామినేషన్‌కు వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తరలిరావడం ప్రజల్లో టిడిపి పట్ల ఉన్న నమ్మకాన్ని చాటిచెప్పిందన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజారంజక పాలన అందిస్తామన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నీతి, నిజాయితీవంతమైన పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, ఎస్ఎన్ఎం రాజు, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాధ్, డా.వి.ఎస్.ప్రసాద్, కర్రోతు వెంకటనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అశేష జనవాహిని మధ్య జనసేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ నామినేషన్



యలమంచిలి : ఎక్కడ చూసినా జనం. ఎక్కడ విన్నా అదే మాట. జై జనసేన అంటూ... యలమంచిలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ఈ రోజు ఉదయం నామినేషన్ వేశారు. ఉదయం ఉపమాక వెంకన్న దర్మనం చేసుకుని యలమంచిలిలోని పొలిమేరమ్మ గుడివద్దనుండి సుమారు పదివేల మంది కార్యకర్తలతో ఊరేగింపుగా వచ్చారు. బస్టాండ్ వద్ద నుండి కాలినడకన వచ్చి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ వెంట, సందరపు సత్యనారాయణ, సుందరపు సతీష్, లవుడు లోవరాజు, బొద్దపు శ్రీను, అన్నం బాబ్జి, గుర్రాల శేఖర్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మునగపాక, పద్మనాభరాజుపేట, గూండ్రుబిల్లి, పేట బియ్యావరం, పులపర్తి, లక్కవరం, కృష్ణాపురం, పోతిరెడ్డిపాలెం, రుక్మిణీపురం, కొత్తలి, రేగుపాలెం, లైన్‌కొత్తూరు, మర్రిబంద, షేకిళ్లపాలెం, తురంగలపాలెం, జంపపాలెం, సోమలింగపాలెం, పెద్దపల్లి తదితర గ్రామాల నుండి సుమార్ పదివేల మంది కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం సుందరపు విజయ్ మాట్లాడుతూ ఏప్రిల్ 11న జరుగబోయే ఎన్నికలలో జనసేన విజయం ఖాయమని ధీమా వ్యకర్తంచేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా జనసేన విజయం ఆపడం ఎవరివల్లా కాదని రాష్ట్రంలో పనన్‌ను ముఖ్యమంత్రిగా, యలమంచిలిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభిమానులను ఈ సందర్భంగా ఆయన కోరారు.

## PUBLIC NOTICE

**This publication is given under the authority and instructions given to me by my client pala Ganesh Lakshmi, D/o. Late Pala Rama Rao, Residing at D.No.2-53, Gonthina Vari Street, Gopalapatnam, Venkatapuram, Visakhapatnam- 530 029. I issue the following notice.**

**1. That my client was lost her hand bag with valuable things i.e.(1) Pan Card bearing No.ADSPL5951C and (2) PAN Card bearing No.110012011773 and (3) House Documents in Original Joint will bearing Document No.487 of BK-3/2000 dated 18-12-2000 executed by her Grand Mother (Mother's Mother) to the Pala Padma and (5) The Link document of Will Book No.01 Vol.827 Page 2897 to 2990 document No.1971/75, GVMC, Kancharapalem Survey No.21 and (6) Another Link document Book No.01, Vol.632 Page NO.144 to 145 Document No.3043/69 GVMC, Kancharapalem Survey No.15(4) and (7) Driving License was lost in Jagadamba Junction Area on 18-02-2019.**

**2. That hence if the said document is found to anybody please handover the same to the above addressee or the advocate's address mentioned her under.**

**N.Viswa Teja**
**Advocate,**
**D.No.26-8-116,**
**Poorna Market,**
**RRMR Road,**
**Beside Durga Temple,**
**Visakhapatnam.**

Visakhapatnam
Dt.22-03-2019

**మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.1/2018**

**వాది :** కొఠారు కన్నయ్య నాయుడు
**ప్రతివాది :** నగిరెడ్డి అప్పలరాజు అనే బాజ్జీ

**ప్రతివాదికి సమను**

**To**
**ప్రతివాది :**
**నగిరెడ్డి అప్పలరాజు అనే బాజ్జీ**
**S/o.అప్పలనాయుడు**
**ఏటికొప్పాక గ్రామం,**
**యలమంచిలి మండలము,**
**విశాఖజిల్లా.**

పై నెంబరు దావా వాది మీ పై దాఖలు చేయగా శ్రీ కోర్టు ఆర్డరు ప్రకారం మీకు అనేక పర్యాయములు ప్రోసెస్ చెల్లించినప్పటికి మీరు గ్రామంలో వుండి కూడ సమను తీసుకొనుటకు కాలయాపన చేయుచున్నందున మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా వాయిదా **తే.10-4-2019దిని** అయివున్నది. కావున సదరు **తే.10-4-2019దిని ఉదయం 10-30 గం.లకు** స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలియ జేయవలెను. లేనిచో మీ పరోక్ష మందు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

**Dwarapureddy Venkata Rao B.A.,B.L**
**Advocate**
**Military Colony, Yellamanchili,**
**Visakha Dist. - 531 055**
**Cell : 9951219191**

**IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE COURT AT : VISAKHAPATNAM**

**C.C.38/2018**

**Between :**
**State Bank of India,**
**Retail Assets Central Processing Centre-II, Visakhapatnam, being rep. by its Manager Sri N.V.V. Satyanarayana** **...Complainant**
**And**
**Sri. Siram Srinivasa Rao** **.....Accused**

**NOTICE**

**To, Accused:**
**Sri. Siram Srinivasa Rao ,**
**S/o. Sri. S. Srirama Murthy,**
**Hindu, aged about 49 years,**
**Presently Residing at 10-6-95, Ground Floor,**
**Opp: to Saipriya Function Hall, Back side of Mohini Theatre,**
**Gajuwaka, Visakhapatnam &**
**Permanent Address at D.No. 65-1-145,**
**Srinivasa Nagar, Coramondal Gate, Visakhapatnam.**

Please take notice that the above Case filed by the Complainant Bank against you under 138 N.I Act for Cheque issued by you for an amount of **Rs.6,31,649/-** and the same was returned with an endorsement IN SUFFICIENT FUNDS. No. of times your summons returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on 03-04-2019 at 10:30 A.M if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced, against you.

**B. JAYAVARDHAN,**
**Advocate & Notary**
**Visakhapatnam**
**Cell: 9440590258**

**IN THE HON,BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGEAT VISAKHAPATNAM**

**O.S. 535/2018**

**Between:**
**Syndicate Bank,**
**Chinna Waltair Branch, Visakhapatnam,**
**rep. by its Chief Manager,** **...Plaintiff**
**And**
**M/s. Sri Varshini Medicals, rep.by its Proprietrix Smt.K.Devi Prasad and 2 others** **...Defendants**

**SUMMONS**

**To,**
**DEFENDANT NO.1 :**
**M/s. Sri Varshini Medicals,**
**Rep. by its Proprietrix Smt. K. Devi Prasad,**
**Hindu, aged about 47 years, Business,**
**D.No. 18-01-37, Opp : KGH O.P. Gate,**
**Maharanipeta, Visakhapatnam-530002.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **12-04-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 1**2-04-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**K. SANKAR,**
**Advocate**
**#49-38-13, N.G.G.O's Colony,**
**Akkayyapalem, Visakhapatnam,**
**Cell: 98489 55228.**

# పారిశ్రామిక ప్రాంతంలో వైయస్సార్ సిపి ప్రధాన కార్యాలయం ప్రారంభిస్తున్న : మళ్ల



ములగాడ: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం మన ఆంధ్రప్రదేశ్ కి ఎంతో ముఖ్యమని పార్టీకి ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడి పార్టీని విజయం లోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ కోరారు ఇందులో భాగంగా జీవీఎంసీ 48 వ వార్డు పరిధిలోగల శ్రీహరిపురం ప్రధాన కూడలి వద్ద పారిశ్రామిక ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం మళ్ల విజయ్ ప్రసాద్ చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కార్యాలయంలో ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఎటువంటి కష్టం వచ్చినా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుండి నడిపిస్తుందని ఇదే తరహాలో నేను ముందు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రతి లక్ష్మివారం ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కార మార్గం చూపించే వారి మని ఇదే విధంగా రానున్న ఎన్నికల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై మీ కుటుంబంలో ఒక సభ్యునిగా నన్ను గెలిపిస్తే ప్రజల అందరకూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు అనే విధంగా చేస్తామని మునపటిలాగే ఈ ప్రధాన కార్యాలయంలో ప్రతి ఒక్కరి సమస్యను మా సమస్యగా భావించి వారికి పరిష్కారం చేస్తానని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఆశపడకుండా ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం ఇప్పటివరకు కష్టపడుతున్నాం అని అన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పిల్లా కన్నబాబు 48 వ వార్డు అధ్యక్షులు వాసు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరగడం పత్నిరావు అంగ రాంప్రసాద్ ప్రసాద్ మూగి సూరి నారాయణ గుండపు నాగేశ్వరరావు పిలక రామ్మోహన్ రెడ్డి రమణ కోరాడ రవి విజయ్ మళ్ళా ధనలత కొల్లి నూక రెడ్డి పిలా అనంత్ దాసరి రవి కుమార్ హనుమంతరావు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓటేసిన కలెక్టర్ కార్తి కేయ మిశ్రా





కాకినాడ : జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. శుక్రవారంనాడు కాకినాడలోని శ్రీనగర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో ఓటర్ల క్యూలో నిలబడి ఓటరు గుర్తింపు కార్డు చూపించి కలక్టర్ ఓటు వేసారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని కలక్టర్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల సరళిని పర్యవేక్షించిన ఎన్నికల పరిశీలకులు జెఎస్ఐ ప్రసాద్ :

తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల పరిశీలకులు మరియు రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జెఎస్ విప్రసాద్ జిల్లాలో జరుగుచున్న పోలింగ సరళిని కలక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నుండి శుక్రవారంనాడు పరిశీలించారు. ఈ కంట్రోల్ రూమ్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా అయా పోలింగ్ కేంద్రాల్లో జరిగే పోలింగ్ వీక్షించడానికి ప్రత్యేక డిజిటల్ సీన్లు ఏర్పాటు చేసారు. జిల్లాలో జరిగే పోలింగ్ ను పరిశీలించడానికి ప్రత్యేక మోనిటరింగ్ సెలను రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఎన్నికలలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఒకే అభ్యర్థికి ఓటు వేయాలని, ఫోను ద్వారా కోరుతున్నారని ఫిర్యాదులు రాగా, ఆఫోన్ చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు కలక్టర్ ఆదేశాలు జారీ చేసారు. పోలింగ్ సజావుగా జరగడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణను జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా చేపట్టారు.

ప్రతి 2గంటలకు పోలింగ్ సమాచారాన్నీ తెలుసుకోనేందుకు ఏర్పాట్లు చేసారు.

# రెండోరోజు నామినేషన్ల జాతర

*-జనసంద్రంగా మారిన గాజువాక -వైసిపి,బిజెపి,టిడిపి రెబల్ అభ్యర్థుల నామినేషన్*



గాజువాక:నామినేషన్ల ప్రక్రియ మొదలైన రెండోరోజు గాజువాక ప్రాంతం వివిధ పార్టీల కార్యకర్తలు,రెబల్ అభ్యర్థుల అభిమానులతో కోలాహలంగా మారింది.అన్ని పార్టీల నేతలు తమదైన శైలిలో అధిక సంఖ్యలో అభిమాన సమూహాలతో ర్యాలీగా నామినేషన్ వేసేందుకు తరలిరావటంతో ఈ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది.గాజువాక నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తిప్పల.నాగిరెడ్డి సుమారు పదివేల మందితో భారీ ర్యాలీగా గాజువాక జోనల్ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ ను సమర్పించారు.అలాగే భారతీయ జనతాపార్టీ తరపున బరిలో ఉన్న మాజీ మేయర్ పులుసు.జనార్ధనారావు తన అనుచరగణంతో జోనల్ కార్యాలయానికి చేరుకొని తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసారు.తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలుస్తానంటూ ఇప్పటికే ప్రకటించిన మాజీ కార్పొరేటర్ లేళ్ల.కోటేశ్వరరావు కూడా తనదైన శైలిలో అధికసంఖ్యలో టిడిపి కార్యకర్తలు,మహిళలు అభిమానులతో ర్యాలీగా వచ్చి రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు.నామినేషన్ ప్రక్రియ పూర్తయిన నేతలంతా ఎవరికి వారు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.



## వివిధ నేరగాళ్ల అరెస్టు

గాజువాక: విశాఖపట్నంలోని అనేక పోలీసు స్టేషన్ల పరిధిలో వేరువేరుగా నేరాలకు పాల్పడిన పలువురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి చోరీసొత్తును రికవరీ చేసుకున్నట్లు ఎడిసిపి సురేష్ బాబు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం గాజువాక పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ గాజువాక డిపో ప్రాంతానికి చెందిన నమ్మి శ్రీకాంత్ (20) అనే వ్యక్తి దొంగతనాలు చేస్తూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ ఉంటాడు.ఇప్పటికే గాజువాక, మల్కాపురం, దువ్వాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో అనేక కేసుల్లో ముద్దాయిగా ఉన్న శ్రీకాంత్ బెయిల్ మీద బయట తిరుగుతూ కళాశాల విద్యార్థులకు డబ్బులు ఇస్తూ వారిని దొంగతనాల వైపు ప్రోత్సాహిస్తూ నేరాలకు పాల్పడుతున్నాడు.ఈ నేపథ్యంలో గత కొద్దిరోజుల క్రితం పరవాడ పోలీసులు శ్రీకాంత్ ను అరెస్ట్ చేసి జైలుకు పంపగా అతని అనుచరులైన గాజువాక డిపోకు చెందిన బాసర రాము (20),అక్కిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన కీలు జయహర్షవర్ధన్ (18) సహా మరో ముగ్గురు మైనర్లను గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకొని వారి నుంచి 24 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక ఇనుప లాకర్,ఒక ఆటో,ఒక సెల్ ఫోన్ ను రికవరీ చేశారు.అయితే నమ్మి.శ్రీకాంత్ ను విచారణకు తీసుకొని విచారిస్తే మరింత సొమ్ము రికవరీ అవుతుందని పేర్కొన్నారు.అలాగే నగరంలో తిరుగుతూ పార్కింగ్ చేసిన వాహనాలను తస్కతిస్తున్న వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీకి చెందిన సిద్దనాతి.లీలాప్రసాద్ సహా మరో మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రాయల్ ఇన్ ఫీల్డ్ మోటార్ సైకిల్తో పాటు ఒక స్కూటీని స్వాదీనం చేసుకున్నామని నిందితులను రిమాండుకు పంపిస్తామని అలాగే మైనర్ బాలురను బోస్టన్ స్కూలకు పంపిస్తున్నామని తెలిపారు. ఇదేవిధంగా పూర్లు వెళ్ళేవాళ్ళు ఎల్ హెచ్ఎంఎస్ సిస్టం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యాప్ ద్వారా సేవలు పొందాలని ఆయన సూచించారు.చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పలువురు పోలీసు సిబ్బందికి ఆయన ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సమావేశంలో క్రైమ్ సిఐ ఎం.అవతారం,ఎస్ఐలు ఎల్.దామోదరరావు,జి.తేజేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

### సింహాచలం ఆర్ హెచ్ సి లో క్షయ వ్యాధిపై

## అవగాహనా కార్యక్రమం



సింహాచలం : సింహాచలం గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారము నాడు డాక్టర్ జగదీశ్ గారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు మరియు వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్థులుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సలహాలు సూచనలు తెలియజేసారు .అనంతరం డాక్టర్లు ఏ యెన్ ఎం లు ఆశావర్కర్ల ఆధ్వర్యంలో క్షయవ్యాధికి నివారణపై అవగాహనా తెలిపుతూ భారీ ర్యాలీ చేపట్టారు .

## అప్పన్నను దర్శించుకున్న ఢిల్లీ హై కోర్టు జడ్జిలు మరియు ఎలక్షన్ అబ్సర్వర్స్



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారిని ఢిల్లీ హై కోర్టుజడ్జిలు రేఖాపల్లి మరియు అరుణ్ పళ్లియ్ కుటుంబ సమేతంగా మరియు డాక్టర్ పాండియన్ ఐ ఆర్ ఎస్ అడిషనల్ ఇంకమ్ టాక్స్ కమీషనర్ , పి దివాహర్ ఐ ఆర్ ఎస్ అడిషనల్ ఇంకమ్ టాక్స్ కమీషనర్ శుక్రవారంనాడు నాడు దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా. బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేసారు . అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయఅధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

## ప్రజా సంక్షేమానికి నవరత్నాలే నాంది : వంగా గీత



కాకినాడ : పేద ప్రజల ఉద్ధరణకు రాష్ట్ర అభివృద్ధికి నవరత్నాలు ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయని వైఎస్సార్సీపీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి వంగా గీత విశ్వనాధ్ పేర్కొన్నారు.కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ముందుగా పాత్రికేయులతోను అనంతరం కాకినడ బార్ అసోసియేషన్ న్యాయవాదులతోను ఆమె ముచ్చటించారు.బార్ అసోసియేషన్లోని న్యాయవాదులను ఓట్లు అభ్యర్థించారు.వైఎస్సార్ రైతు భరోసా ఆరోగ్యశ్రీ ,ఫీజు రీయంబర్స్ మెంట్,పింఛన్ల పెంపు, పేదలకు ఇళ్ళు,అమ్మఒడి, చేయూత ఆసరా వంటి, పథకాలను కుల మత,వర్గ పార్టీ రహితంగా అమలు చేయగల సత్తా వైఎస్సార్పార్టీకి మాత్రమే ఉందని వంగా గీత పేర్కొన్నారు.న్యాయవాదుల,నోటరీ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు.ఈ సందర్భంగా పలువరు న్యాయవాదులు,అభిమానులు తమ ఆశీస్సులు తెలిపారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కోంపెల్ల.మూర్తికుచిబోట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు,పాలకమండలి సభ్యులు కొత్త. కొండబాబు, ,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

## ప్రజాశీస్సులతోనే పోటీ : కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్ : ప్రజల ఆశీస్సులతోనే వైఎస్సార్సీపీ ఎన్నికలలో పోటీ చేస్తుందని కాకినాడ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు పేర్కొన్నారు.కాకినాడ గ్రామీణ తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ను వేసిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం తొలినాటి నుండి పోరాటం చేసిన వైసీపీ పట్ల ప్రజలు ఎంతో ఆదరణతో స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకురాగలిగేది ఒక్క జగనన్న మాత్రమేనన్నారు.పేద ప్రజల సంక్షేమం,వారి అవసరాలు తెలుసుకోవడం కోసం జగన్ మోహన రెడ్డి పాదయాత్ర చేసారన్నారు.ఆయన వేసే ప్రతీ అడుగు పేదల సమస్యల పరిష్కారం కోసమేనన్నారు.జగన్నన్ ముఖ్యమంత్రి చేయగం ద్వారా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కన్నబాబు కోరారు.ఈ సందర్భంగా కురసాల కన్నబాబును బిషప్ జ్యోతికుమార్, సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్వివి.మూర్తి రాజు తదితరులు గజమాలలు వేసి ప్రార్ధనలు చేసారు. అనంతరం బిషప్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కన్నబాబును అఖండ మెజార్టీతో గెలిపించాలని,రాష్ట్రంలో జగన్ను ముఖ్యమంత్రి చెయ్యాలని ఆయన కోరారు. అనంతరం బెజవాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించితమ అభిమానాన్ని చాటుకున్నారు.

## అలసత్వ వహించరాదు

***: అదనపు కమీషనర్ నాగ నరసింహరావు***

***పారిశుధ్యం పనులు తనిఖీ***

కాకినాడ : పారిశుద్యం విషయంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సిహెచ్.నాగ నరసింహ రావు సంబంధిత అధికారులకు సూచించారు.శుక్రవారం 37వ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాలను ఆయన తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశరాలు పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలన్నారు. కాలువలలో పూడికలును ఎప్పటికప్పుడు తొలగించి, మురుగు నీరు నిల్వ ఉండ కుండా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్లు,ఇన్స్పెక్టర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా త్రీముఖులు నామినేషన్ దాఖలు

అరకులోయ : మన్యంలో ఎం.ఎల్.ఎ అయితే గిరిజన మినిస్టర్ అయిపోయినట్లే అదే ఆశతో నేను గెలుస్తానా నువ్వు గేలుస్తావా అన్న అరకులోయ నియోజక వర్గంలో ఆశతో ముగ్గురు శాసన సభ్యుల అభ్యర్థులు కిడారి.శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నుండి,పాచిపెంట.శాంతకుమారి కాంగ్రెస్ నుండి,జనసేన సి.పి.ఐ బి.ఎస్.పి బలపరిచిన అభ్యర్థి సి.పి.ఎం నుండి కిల్లో.సురేంద్ర లు త్రిముఖులు ఒకే రోజు శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు రిటర్నింగ్ అధికారి సుధాకర్ రాజు కు స్తానీక తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు వేశారు.ఈ ముగ్గురు అభ్యర్ధులు కుడా బారి అభిమానులు కార్యకర్తలతో తరలి వచిన జనా సమూహంతో నామినేషన్ వేశారు.ఒకే సారి అరకులోయ ప్రాంతం అంత జనసమూహంతో దద్దరిల్లి పోయింది గిరిజన సాంప్రాదాయపరంగా ధింస ఆట పాటలతో ఒక పెద్ద పండగ వాతవరణంల జరిగింది.

## రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు ప్రారంభం

గాజువాక : ప్రముఖ సినీనటుడు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలను ఉత్తరాంధ్ర మెగా చిరంజీవి,పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు పొలారౌతు వెంకటరమణ అధ్వర్యంలో మెగా అభిమానులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.దీనిలో భాగంగా జీవీఎంసి 60 వ వార్డు డ్రైవర్స్ కాలనీలో ఉన్న అంగన్వాడి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బట్టలు,పళ్లు,పుస్తకాలు,పెన్నులు ,భోజనం ప్లేట్లు , భోజనాలు అందించారు.

ఈ వారోత్సవాలను ఉద్దేశించి పోలరౌతు.వెంకటరమణ మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా మార్చి 27 వ తేది వరకు వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామినాయుడు ఆదేశాలమేరకు,రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి కోయిలాడ.

శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో బాగంగా ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం పేదలకు బట్టల పంపిణీ,మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం,పేద విదార్థులకు పుస్తకాలు పంపిణీ అనాధాశ్రమంలో ఉన్న పిల్లలకు బట్టల,పళ్లు,పుస్తకాలు,పెన్నులు ,భోజనాలు ఏర్పాటు చేయడం వంటి వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ నెల 24 వ తేది ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి మెగా అభిమానులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# బ్రిటన్‌లో మసీదులపై దాడి

## అద్దాలు ధ్వంసం.. అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం



లండన్: ముస్లింలపై బ్రిటన్‌తోపాటు యూరోపియన్ యూనియన్ దేశాల్లో ద్వేషం పెరుగుతున్నది. గతవారం న్యూజిలాండ్‌లోని క్రైస్ట్‌చర్చ్ నగరంలోని రెండు మసీదుల్లో ప్రార్థనలు చేస్తున్న వారిపై ఆస్ట్రేలియాకు చెందిన ముష్కరుడు దాడి జరిపిన సంగతి తెలిసిందే. తాజాగా బుధవారం అర్ధరాత్రి బ్రిటన్ నగరం బర్మింగ్‌హంలోని ఐదు మసీదులపై స్వల్పస్థాయి దాడులు జరిగాయి. న్యూజిలాండ్‌లో మసీదులపై దాడికి, బర్మింగ్‌హం నగరంలోని మసీదులపై దాడి ఘటనకు సంబంధం ఉన్నదా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెస్ట్ మిడ్‌లాండ్ పోలీసులు చెప్పారు. బర్చ్‌ఫీల్డ్ రోడ్డులోని జమే మసీదు కిటికీ అద్దాలను సుత్తితో పగులగొట్టినట్లు తమకు సమాచారం అందిందని, కొద్ది సేపటికే ఎర్డింగ్టన్ ప్రాంతంలోని మరో మసీదుతోపాటు ఇతర ప్రాంతాల్లోని మసీదులపైనా ఇటువంటి దాడులే జరిగాయని తెలిపారు. తదుపరి దాడులు జరుగకుండా పోలీసులు పెట్రోలింగ్ చేపట్టారు.

వెస్ట్ మిడ్‌లాండ్స్ పోలీస్ అండ్ క్రైమ్ కమిషనర్ డేవిడ్ జమైసన్ స్పందిస్తూ.. ఇటువంటి ద్వేషపూరిత దాడులకు మన సమాజంలో చోటు లేదు. వాటిని సహించే ప్రసక్తే లేదు అని చెప్పారు.

# చైనాలోని రసాయన కర్మాగారంలో పేలుడు..

## -ఆరుగురు మ ృతి
## -30మందికిపైగా గాయాలు



బీజింగ్: చైనాలోని రసాయన కర్మాగారంలో భారీ పేలుడు సంభవించడంతో ఆరుగురు మరణించారు. 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన యాన్‌చెంగ్ జియాంగ్‌సూ రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ పార్క్ (పారిశ్రామిక వాడ) ప్రాంతంలో చోటుచేసుకుంది. బెంజిన్ అనే రసాయనం వల్లనే ఈ పేలుడు సంభవించినట్లు తెలుస్తున్నది.

**ఈజిప్టులో 10 మంది మ ృతి**

ఈజిప్టులోని ఓ రసాయనాల ప్లాంట్ వద్ద పేలుడు సంభవించడంతో 10 మంది మరణించారు. ఈ దుర్ఘటన గురువారం ఎర్ర సముద్రం తీరప్రాంతం వెంట ఉన్న ఏయిన్ సోక్నా ప్రాంతంలో చోటుచేసుకుంది. పేలుడు విషయాన్ని అధికారులు ప్రకటించకపోయినప్పటికీ స్థానిక మీడియా మాత్రం ధ్రువీకరించింది. ఏయిన్ సోక్నా ప్రాంతంలో పలు రకాల పరిశ్రమలు ఉన్నాయి.

# అసాల్ట్ రైఫిళ్లపై నిషేధం

వెల్లింగ్టన్: ఉగ్రవాద దాడులకు చరమగీతం పాడేందుకు న్యూజిలాండ్ సర్కారు ఉపక్రమించింది. క్రైస్ట్‌చర్చ్‌లోని అల్ నూర్ మసీదులో ఉన్మాది కాల్పుల్లో 50 మంది మ ృతిచెందిన ఘటన నేపథ్యంలో అసాల్ట్ రైఫిళ్లతో సహా అన్ని రకాల తుపాకులపై నిషేధం విధిస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. ఈ నిషేధం వెంటనే అమల్లోకి వస్తున్నట్లు వెల్లడించింది. న్యూజిలాండ్ ప్రధాని జసిండా అర్డెర్న్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అసాల్ట్ తుపాకులు, మిలటరీ తరహా, ఉగ్ర దాడుల్లో ఉపయోగించే సెమీ ఆటోమెటిక్ రైఫిళ్లపై నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. గతం వారం మసీదులో చోటుచేసుకున్న దారుణమైన ఊచకోత లాంటి సంఘటనలు దేశంలో పునరావ ృతం కాకుండా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం. అత్యున్నత సామర్థ్యం ఉన్న మ్యాగజైన్స్, ఇతర మారణాయుధాలపైనా నిషేధం విధిస్తున్నాం అని పేర్కొన్నారు. ఊచకోత సందర్భంగా ఉన్మాది బ్రెంటన్ టూరెంట్ ఉపయోగించినటువంటి అన్ని రకాల తుపాకులపైనా నిషేధం విధిస్తున్నట్లు జసిండా చెప్పా రు. నిషేధించిన ఆయుధాలను ఇకపై ఎవరూ విక్రయించలేరని, పోలీసుల ప్రత్యేక అనుమతితోనే వీటిని కొనుగోలు చేయాల్సి ఉంటుందని ప్రధాని తెలిపారు. ఈ విషయంలో న్యూజిలాండ్ ప్రజలు తనకు మద్దతుగా నిలుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ఆంక్షలతో కూడిన తుపాకీ చట్టాన్ని ఏప్రిల్ 11 నాటికి తీసుకురానున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ చట్టం అమల్లోకి రావడానికి ముందే మధ్యంతర చర్యగా ఆయుధాల అమ్మకాలపై నిషేధం విధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిషేధించిన జాబితాలోని ఆయుధాలు కలిగిన వారు వాటిని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కోరారు. ఇందుకోసం బై బ్యాక్ స్కీంను కూడా ప్రవేశపెడుతున్నామని, ఇందుకు సుమారు రూ.954 కోట్ల వరకు ఖర్చు కానున్నట్లు ఆమె వివరించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష నేషనల్ పార్టీ నేత సైమన్ బ్రిడ్జెస్ స్వాగతించారు. తుపాకీ సంస్క ృతి నిర్మూలనకు సమిష్టిగా పోరాడుదామని పిలుపునిచ్చారు. న్యూజిలాండ్ నిర్ణయం అమెరికాలో ప్రకంపనలు స ృష్టిస్తున్నది. అమెరికాలోనూ తుపాకులపై నిషేధం విధించాలని అక్కడి చట్టసభ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. తుపాకీ సంస్క ృతికి అమెరికా కూడా చరమగీతం పాడాలని డెమొక్రటిక్ సెనెటర్, అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న అభ్యర్థి బెర్నీ సాండర్స్ ట్వీట్ చేశారు. న్యూజిలాండ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

అమెరికాలో రైఫిళ్ల అమ్మకాలు, వినియోగంపై వెంటనే నిషేధం విధించాలి అని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరంలో కనెక్టికట్‌లోని సాండీ హుక్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాల్పుల్లో 20 మంది చిన్నారులు, ఐదుగురు సిబ్బంది చనిపోయారని, ఆరేండ్లు దాటినా ప్రభుత్వం ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు చేపట్టలేదని డెమొక్రటిక్ పార్టీ కాంగ్రెస్ సభ్యురాలు అలెగ్జాండ్రియా ఒకసియో కార్టెజ్ విమర్శించారు. వారం కింద న్యూజిలాండ్‌లో కాల్పుల ఘటన జరిగింది. వెంటనే అన్ని రకాల తుపాకులపై ఆ దేశం నిషేధం విధించింది. నాయకత్వం అంటే ఇలా ఉండాలి.. అని ఆమె చురకలంటించారు.

# అన్నీ మంచి శకునాలే..

**-భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు**
**-సెన్సెక్స్ 482, నిఫ్టీ 133 పాయింట్లు వృద్ధి**
**-కలిసొచ్చిన విదేశీ పెట్టుబడులు, రూపాయి విలువ**
**-కొనుగోళ్ల జోష్‌లో మదుపరులు**



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 481.56 పాయింట్లు ఎగబాకి 37,535.66 వద్ద స్థిరపడగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 11,300 స్థాయిని అధిగమించి 133.15 పాయింట్ల లాభంతో 11,301.20 వద్ద నిలిచింది. విదేశీ మదుపరుల నుంచి నిలకడగా పెట్టుబడుల రాక, డాలర్‌తో పోల్చి తే రూపాయి మారకం విలువ బలపడటం, కేంద్రంలో ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందన్న అంచనాలు.. మదుపరులను కొనుగోళ్ల వైపునకు నడిపించాయి. అలాగే అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల లాభాల ప్రభావం కూడా భారతీయ స్టాక్ మార్కెట్లపై కనిపించింది. సోమవారం కూడా సూచీలు భారీ లాభాలనే అందుకోగా, ఈ రెండు రోజుల్లో సెన్సెక్స్ 864.23 పాయింట్లు, నిఫ్టీ 265.80 పాయింట్లు ఎగిశాయి. ఇక ఈ నెలలో ఇప్పటిదాకా సెన్సెక్స్ 1,668.22 పాయింట్లు, నిఫ్టీ 508.4 పాయింట్ల మేర లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లలో ప్రధాన సూచీలైన హాంకాంగ్ 1.46 శాతం, షాంఘై 1.10 శాతం, కొరియా 0.89 శాతం, జపాన్ 1.79 శాతం చొప్పున లాభపడ్డాయి. ఐరోపా మార్కెట్లలోనూ కీలక సూచీలైన జర్మనీ 0.28 శాతం, ఫ్రాన్స్ 0.28 శాతం మేర పుంజుకోగా, బ్రిటన్ సూచీ మాత్రం 0.32 శాతం నష్టపోయింది. అటు అమెరికా మార్కెట్లలో కూడా లాభాలే నమోదైయ్యాయి.

**రెండు నెలల గరిష్ఠానికి రూపాయి**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మంగళవారం రెండు నెలలకుపైగా గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. 18 పైసలు పెరిగి 69.71 వద్ద స్థిరపడింది. ఎగుమతిదారులు డాలర్లను అమ్మేయగా, బ్యాంకర్లూ రూపాయికి మద్దతునిస్తూ డాలర్ల విక్రయాలు జరిపారు. దేశీయ మార్కెట్లలోకి పెరిగిన విదేశీ పెట్టుబడుల ప్రవాహం కూడా రూపాయి విలువకు అండగా నిలిచింది.

**కార్పొరేట్ బాండ్లకు ఉత్సాహం**

మరోవైపు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ.. కార్పొరేట్ బాండ్లలో విదేశీ పెట్టుబడుల పరిమితిని ఎత్తివేసింది. ఓ సంస్థలో 20 శాతానికి మించి కార్పొరేట్ బాండ్ పోర్ట్‌ఫోలియోను విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) కలిగి ఉండరాదని నిరుడు జూన్‌లో సెబీ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సూచనల మేరకు ఈ పరిమితిని ఉపసంహరించుకుంటున్నట్లు మంగళవారం సెబీ ప్రకటించింది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

**రియల్టీ షేర్లు ఆకర్షణీయం**

రియల్ ఎస్టేట్ రంగ షేర్ల కొనుగోలుకు మదుపరులు అమితాసక్తిని కనబరిచా రు. దీంతో ఈ రంగ సూచీ 2.60 శాతం పెరిగింది. టెలికం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ రంగాల షేర్లూ మదుపరులను ఆకట్టుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ షేర్ విలువ అత్యధికంగా 4.61 శాతం పెరిగింది. ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, సన్ ఫార్మా, ఆర్‌ఐఎల్, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా మోటా ర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ల విలువ కూడా 3.69 శాతం మేర పుంజుకున్నది. బజాజ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, ఎన్టీపీసీ, కోల్ ఇండియా, యెస్ బ్యాంక్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ, హీరో మోటోకార్ప్ షేర్ల విలువా 1.13 శాతం పెరిగిం ది. అయితే రూపాయి విలువ బలపడటంతో ఐటీ రంగ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మ హీంద్రా, మైండ్‌ట్రీ షేర్లు 1.22 శాతం క్షీణించాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేరు 5 శాతానికిపైగా పడిపోయింది.

# రవితేజకు జోడీగా..!



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం డిస్కోరాజా. వి.ఐ.ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. సైంటిఫిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇదిలా వుండగానే రవితేజ మరో చిత్రాన్ని తెరపైకి తీసుకురాబోతున్నారు. విజయ్ హీరోగా నటించిన తేరి చిత్రం తెలుగులో పోలీసోడు పేరుతో అనువాదమై విడుదలైంది. ఇదే చిత్రాన్ని రవితేజ హీరోగా సంతోష్ శ్రీనివాస్ దర్శకత్వంలో రీమేక్ చేయబోతున్నారు. మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ చిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. కాగా ఆయనకు జోడీగా కాజల్ అగర్వాల్, కేథరిన్‌లు నటించనున్నట్లు తెలిసింది. తెలుగు నేటివిటీకి మార్పులు చేసి తెరకెక్కించనున్న ఈ చిత్రానికి సంబంధించిన పీ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ చిత్రానికి కనకదుర్గ అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే ప్రారంభించబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

# చిత్రభాను

## అలాంటి కల కోసం..



మహిళలు తమ కలల్ని, ఊహాప్రపంచంలోని అందమైన విషయాల్ని ఏ మాత్రం సంకోచం లేకుండా బయటకు వ్యక్తం చేయాలి. అప్పుడే వాళ్లు మానసికమైన సంఘర్షణ, ఒత్తిడి నుంచి దూరమవుతారు అని అంటున్నది మరాఠి చిన్నది రాధికా ఆప్టే. తమ కలల్ని వ్యక్తం చేసే విషయంలో మహిళలు ధైర్యంగా ఉండాలనే సందేశంతో ఓ స్వచ్ఛంద సంస్థ ముంబయిలో ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధికా ఆప్టే తన చిన్నతనంలోని ఓ ఆసక్తికరమైన ఫాంటసీ గురించి వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ నాకు పదేళ్ల వయసు ఉన్నప్పుడు వివిధ ఛానళ్లలో వస్తున్న హిందీ సినిమాల్ని ఎక్కువగా వీక్షించేదాన్ని. అందులో కథానాయిక వానలో తడిసి చీరకొంగును గాలిలో విసరడం, ఆ తర్వాత హీరో వచ్చి ఆమెతో పాటలు పాడటం వంటి రొమాంటిక్ గీతాలు ఎక్కువగా ఉండేవి. ఆ సమయంలో మా క్లాస్‌లోని ఓ అబ్బాయి అంటే నాకు ఏదో తెలియని ఆకర్షణ ఉండేది. టీవీలో అలాంటి గీతాల్ని చూస్తున్నప్పుడు ఆ అబ్బాయితో కలిసి వానలో తడుస్తూ డ్యూయెట్స్ పాడినట్లు ఊహించుకునేదాన్ని. ఆ అబ్బాయి కలలో నాతో కలిసి డ్యాన్స్ చేయాలనే కోరికతో త్వరగా నిద్రపోయేదాన్ని అంటూ తన చిన్ననాటి ఫాంటసీ గురించి చెప్పింది రాధికా ఆప్టే.

## హిప్పీ ప్రేమకథ



ఆర్‌ఎక్స్100 ఫేమ్ కార్తికేయ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం హిప్పీ. వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి థాను నిర్మిస్తున్నారు. టీ.ఎన్ క ృష్ణ దర్శకుడు. దిగంగన సూర్యవన్షీ, జజ్బాసింగ్ కథానాయికలు. ఈ చిత్ర టీజర్‌ను బుధవారం హీరో నాని విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజర్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది. విజయవంతమైన సినిమాకు ఉండాల్సిన లక్షణాలన్నీ ఇందులో కనిపిస్తున్నాయి. వేసవిలో అందరికి వినోదాన్ని పంచుతుందనే నమ్మకం ఉంది అని తెలిపారు. కార్తికేయ మాట్లాడుతూ నానితో కలిసి గ్యాంగ్‌లీడర్ సినిమా చేస్తున్నాను. షూటింగ్‌లో ఆయనతో స్నేహం మొదలైంది. దాన్ని ద ృష్టిలో పెట్టుకొనే ఆయన్ని టీజర్‌ను విడుదలచేయమని అడిగాను. మా స్నేహం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ రెండు పాటలు మినహా చిత్రీకరణ పూర్తయింది. ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 5వరకు ఈ గీతాల్ని హైదరాబాద్‌లో తెరకెక్కిస్తాం.

టీజర్‌కు చక్కటి ప్రశంసలు లభిస్తున్నాయి. అందరి అంచనాలకు తగినట్లుగానే సినిమా ఉంటుంది అని తెలిపారు. స్నేహం, ప్రేమ, వినోదం అంశాల సమాహారంగా సాగే చిత్రమిదని దర్శకుడు చెప్పారు. జేడీ చక్రవర్తి, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆర్.డి.రాజశేఖర్, సంగీతం: నివాస్ కె ప్రసన్న, సాహిత్యం: అనంత శ్రీరామ్.

## 11 ఏళ్ల తర్వాత



సుదీర్ఘ విరామం తర్వాత టబు తెలుగులో సినిమా చేయనుందా అంటే ఔనసే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. 2008లో వచ్చి పాండురంగడు తర్వాత తెలుగు సినిమాలకు దూరమైంది టబు. హిందీ సినిమాలపై ద ృష్టిసారిస్తున్న ఆమె పదకొండేళ్ల తర్వాత టాలీవుడ్‌లో రీఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిసింది. అల్లు అర్జున్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్నది. తండ్రీ కొడుకుల కథాంశంతో ఈ చిత్రం రూపుదిద్దుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ తల్లిగా టబు కనిపించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెతో చిత్రబ ృందం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. హారిక హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఏప్రిల్ ప్రథమార్థంలో ఈ చిత్రం సెట్స్‌పైకి రానుంది.

# సుస్థిరాభివృద్ధి దృష్టితో ఆర్కిటెక్చర్ డిజైన్లు

## గీతంలో యుఎఇ పట్టణ ప్రణాళికా నిపుణురాలు దీప్తి



సాగర్‌నగర్ : తక్కువ విద్యుత్తును, నీటి వనరులను వినియోగించుకుంటూ పర్యావరణ హితంగా ఆధునిక నిర్మాణశైలితో పట్టణ ప్రణాళికలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతూందని భవిష్యత్ ఆర్కిటెక్చర్ డిజైన్లు నూతన పంథాలో నడుస్తున్నాయని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యు.ఎ.ఇ) పట్టణ ప్రణాళికా నిపుణురాలు దీప్తి పేర్కొన్నారు. గీతం డీమ్డ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో అమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిర్మాణంలో ప్రత్యామ్నాయ ఇందన వనరులను ఉపయోగించడం ద్వారా కర్బన్ ఉద్గారాలను తగ్గించి పర్యావరణ హితంగా కట్టడాలను ఏవిధంగా డిజైన్ చేయవచ్చో ఆమె వివరించారు. యు.ఎ.ఇ లోని వాతాబా ఏడాది పట్టణ అభివృద్ధికి అనుసరిస్తున్న ప్రణాళికలను ఆమె వివరించారు. అరబ్ దేశాలలో పర్యావరణహితంగా సహజమైన గాలి, వెలుతురు కట్టడాలలోకి ప్రవేశించి విద్యుత్తు ఆదాతో పాటు పరిశుభ్రమైన వాతావరణంతో జివించడానికి వీలుగా మసడార్ వంటి నగరాలు నిర్మాణం అవుతున్నాయని తెలిపారు.

కట్టడాలలో సెన్సార్‌లను ఉపయోగిస్తూ గాలి నియంత్రణతో సత్ఫలితాలు సాధిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.మోహన్ అధ్యక్షత వహించారు.

# అంగరంగ వైభవంగా ఎంవీవీ నామినేషన్ దాఖలు

- తరలివచ్చిన నగర వైకాపా కేడర్
- ఎంవీపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ





విశాఖ సిటీ : వగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నామినేషన్ల పర్వంలో భాగంగా విశాఖ పార్లమెంటరీ స్థానానికి ప్రముఖ వ్యాపారవేత్త ఎంవీవీ సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం స్థానిక ఎంవీపీ కార్యాలయం నుంచి అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలిరాగా నగరానికి చెందిన పలువురు ముఖ్య నేతలు ఎంవీవీకి మద్దతు పలికారు.

ఎంవీపీ డబుల్ రోడ్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ ఎఎస్ రాజా మైదానం, ఉషోదయ జంక్షన్, కరకచెట్టు పోలమాంబ గుడి, 3వ టౌన్ పోలీసు స్టేషన, జగదాంబ కూడలి మీదుగా కలెక్టర్ ఆఫీస్‌కు చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ వేసిన అనంతరం ఎంవీవీ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నామినేషన్లతో నగరంలో ఎన్నికల వేడి మొదలైందని, ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, విజయం తథ్యమని ఆయన అన్నారు .

# ఉత్తరంలో గంటా ఆటలు సాగవు

## బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు



డాబాగార్డెన్స్: గంటా శ్రీనివాసరావు రకరకాల నియోజకవర్గాల్లో పోటీ చేసి, మాయమాటలతో గెలవడం పరిపాటిగా మారిందని కానీ ఈసారి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గంటా మాయమాటలను ప్రజలు నమ్మరని, ఆటలు సాగనివ్వబోమని ఉత్తర నియోజకవర్గ బిజెపి అభ్యర్థి విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. నామినేషన్ సందర్భంగా విష్ణుకుమార్ రాజు తన ఇంటి నుంచి బయలుదేరి సీతమ్మదార అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి సాయి బాబాను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడా వ్యాపారులకు, సినిమా వాళ్లకు, మంత్రులకు తప్ప గంటా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండరని ఎద్దేవా చేశారు. అవినీతితో దోచుకున్న సొమ్ముతో ఓట్లు కొనుగోలు చేయడానికి గంటా పావులు కదుపుతున్నారని ఆరోపించారు. అవినీతికి, నిజాయితీకి జరుగుతున్న ఈ ఎన్నికలను ప్రజలు గమనించి నిజాయితీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభ్యర్థిగా గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గం పరిధిలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల కల్పించామన్నారు. భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తనకు శ్రీరామరక్షగా ప్రజలు ఉన్నారని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షుడు నాగేంద్ర, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొని ఊరేగింపు నిర్వహించారు.

# మిత్రమా! విజయం మనదే!!

## చొక్కాకుల రాకతో చోడవరం వైకాపాలో నూతన ఉత్సాహం





చోడవరం : విశాఖ రూరల్ చోడవరం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. చోడవరం వైకాపా అభ్యర్థి కరణం ధర్మశ్రీకి నియోజకవర్గంలో ముందు నుంచి మంచి పట్టు ఉంది. అయితే చోడవరం, సబ్బవరం మండలాలలో మంచి వ్యక్తిగా, ఆధ్యాత్మికవేత్తగా, సంఘ సేవకునిగా పేరున్న చొక్కాకుల వెంకటరావు చోడవరం ఎన్నికల పరిశీలకునిగా నియమించారు. చొక్కాకుల - ధర్మశ్రీ కలయికలో చోడవరం నియోజకవర్గంలో ఎదురులేని శక్తిగా వైకాపా జెండా ఎగురుతోందని వైకాపా శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం స్థానిక స్వయంభూ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావికమతం మండల లో కారణం ధర్మశ్రీ ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా దొండపర్తి పదకొండు గంటలకు , మచ్చవానిపాలెం పన్నెండు గంటలకు మరియు జెడ్ బిన్నవరం ఒంటిగంటకు మరియు ఆర్ కొత్తూరు నాలుగు గంటలకు మరియు జీ చీదేపల్లి ఐదు గంటలకు, మరియు ఖిత్తంపేట ఆరుగంటలకు, అర్జాపురం ఏడుగంటలకు, ప్రచారరథంలో పాల్గొన్నారు. ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు ఆడపడుచులు హారతులతో నీరాజనం పలికారు ప్రచారంలోబాగంగా కార్యక ర్తలు అధికసంఖ్యలో ప్రజలుపాల్గొన్నారు



టీడీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు తన అనుచరులతో కలిసి భారీ జనసందోహం మధ్య ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. వెలగపూడికి మద్దతు తెలుపుతున్న టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థిగా కలెక్టర్‌కు తన నామినేషన్ పత్రాన్ని అందిస్తున్న జె.డి. లక్ష్మీ నారాయణ. బుడిశెట్టి సత్యనారాయణ, ఉత్తర జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి ఉషాకిరణ్

# వైసీపీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సత్యవతి నామినేషన్

విశాఖ తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు
ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించిన డాక్టర్ సత్యవతి



అనకాపల్లి : అనకాపల్లి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎంపీ టిక్కెట్టు దక్కించుకున్న డాక్టర్ సత్యవతి నామినేషన్ రోజే తన ప్రాబాల్యాన్ని నిరూపించుకున్నారు. వేల సంఖ్యలో జనం తనమీద అభిమానంతో నామినేషన్‌కు ర్యాలీగా తరలివచ్చారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ నందు గల ఎంపీ కార్యాలయం నుండి డాక్టర్ సత్యవతి పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో తన నామినేషన్‌ను దాఖలు చేసారు. ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్దులు అలాగే, డాక్టర్ విష్ణుమూర్తి, పార్లమెంట్ పరిశీలకు దాడి రత్నాకర్, దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, కొణతాల మురళీకృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, పలకరవి, జాజుల రమేష్, గొర్లి సూరిబాబు, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విచ్చేసిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## 'బాలాకోట్' వ్యాఖ్యలపై జైట్లీ మండిపాటు

న్యూఢిల్లీ: భారత వైమానిక దళం పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో జరిపిన వాయుదాడులకు సాక్ష్యం ఏదంటూ కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా ప్రశ్నించడంపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ శుక్రవారం విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఓవర్‌సీస్ చీఫ్‌గా ఉన్న ఉన్న పిట్రోడా వంటి వ్యక్తులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. 'టీచర్ ఎలా ఉంటే స్టూడెంట్లు కూడా అలాగే ఉంటారు' అంటూ పిట్రోడాపై మండిపడ్డారు.

# జలయజ్ఞమంటే ఇదేనా?!: వైఎస్ జగన్

హైదరాబాద్ : ప్రపంచ జల దినోత్సవాన్ని(మార్చి 22) పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్షలాది రైతు కుటుంబాలకు వెలకట్టలేని లబ్ధి చేకూర్చే జలయజ్ఞం వాగ్దానాన్ని పునరుద్ఘాటించారు. నవరత్నాల్లోని జలయజ్ఞం వాగ్ధానానికి సంబంధించిన వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కల జలయజ్ఞాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రాజెక్టులను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com